జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 258 | హైదరాబాద్, జులై 08 గురువారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

## కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం





దిల్లీ,జులై 07, ప్రజాపాలన ప్రతినిధి: కొత్తగా నియమితులైన కేంద్ర మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమం రాష్ట్రపతి భవన్‌లో జరిగింది. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ .. కొత్త మంత్రులతో ప్రమాణం చేయించారు. కొవిడ్ నిబంధనల మధ్య రాష్ట్రపతి భవన్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ప్రధాని నరేంద్రమోదీ, హోం మంత్రి అమిత్ షా, పలువురు కేంద్ర



మంత్రులు హాజరయ్యారు. ప్రధాని మోదీ రెండో సారి అధికారంలో




వచ్చిన తర్వాత చేపట్టిన తొలి మంత్రివర్గ విస్తరణ ఇదే.

## టీపీసీసీ అధ్యక్షుడిగా.. రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం

హైదరాబాద్,జులై 07, ప్రజాపాలన ప్రతినిధి:టీ.పీసీసీ అధ్యక్షునిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ఉత్తమ్ కుమార్ రెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహాల ఇన్చార్జ మాణికం ఠాగూర్, ఏఐసీసీ ఇంచార్జ కార్యదర్శులు బోసురాజు, శ్రీనివాస్ కృష్ణన్, గోవా పీసీసీ అధ్యక్షుడు గిరీష్ చోడేకర్, అండమాన్ పీసీసీ అధ్యక్షుడు కులదీవ్ శర్మ, ఎర్నాకులం ఎంపీ ఐబీ హెడెన్, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ తారీక్ అన్వర్, ప్రచార (మిగతా 2లో..)



## జల జగడానికి ఫుల్‌స్టాప్ ఎప్పుడు..?



తెలుగు రాష్ట్రాల రాజకీయం రగిలిస్తున్న జలజగడం ఆరని కుంపటిగా మారుతోంది. హుజూరాబాద్ ఎన్నికను దృష్టిలో పెట్టుకుని అధికార తెలంగాణ రాష్ట్రసమితి ఈ వివాదాన్ని వెలికి తెచ్చిందని ప్రతిపక్ష పార్టీలు తొలి దశలో ఆరోపించాయి. తాము వెనకబడకూడదన్న యావలో విపక్షాలు సరికొత్త డిమాండ్లను పెడుతున్నాయి. అగ్నిగుండం మరింత ప్రజ్వరిల్లేందుకు తమ వంతు ఆజ్యం పోస్తున్నాయి. అటు ఆంధ్రప్రదేశ్ సైతం క్రమేపీ స్వరం పెంచడం మొదలు పెట్టింది. ప్రధానమంత్రిని, జలవనరుల శాఖ మంత్రిని, న్యాయస్తానాలను ఆశ్రయిస్తూ ఉపశమనం పొందాలని చూస్తోంది. అయితే రాజకీయ పోరాటానికి మాత్రం ఇంకా ఏపీ సిద్దం కాలేదు. తెలంగాణ ముఖ్యమంత్రికి, ఇక్కడ ఉన్న రాజకీయ పార్టీలకు ఉన్న వెసులుబాటు ఏపీలోని అధికార, విపక్ష అగ్రనేతలకు లేదు. దాంతో ఇంకా వీధి పోరాటాలు, సవాళ్ల స్థాయికి ఉద్రిక్తత చేరలేదు. అయితే ఇదే ధోరణి దీర్ఘకాలం ఉంటుందని చెప్పలేం. అక్కడి ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. ఫలితంగా ఎప్పుడో ఒకప్పుడు బరస్ట్ కాకతప్పని పరిస్థితి ఏర్పడుతోంది. నీటితో వివాదాలు నిప్పు కంటే ప్రమాదకరమైనవి. అందువల్ల కృష్ణా జలాల పంపిణీ శాశ్వత సమస్యగా పరిణమించే ప్రమాదం కానవస్తోంది. ఆంధ్రప్రదేశ్ అగ్రనాయకులకు ఆర్థిక బలహీనత వెన్నాడుతోంది. అటు చంద్రబాబు నాయుడి ఆర్థిక మూలమైన హెరిటేజ్ ప్రధాన కార్యాలయాలు, ఆయన నివాసం సహా హైదరాబాదులోనే ఉన్నాయి. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కుటుంబ వ్యాపార కార్యకలాపాల ప్రధాన కేంద్రమూ హైదరాబాదే. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ లో రాజకీయ ప్రముఖులు చాలామందికి వ్యాపారాలు, పరిశ్రమలు భాగ్యనగరంతోనే ముడిపడి ఉన్నాయి. పరిపాలన కేంద్రం అమరావతికి తరలి వెళ్లిందే మినహా ప్రయివేటు వ్యాపార , వ్యవహారాలు ఇక్కడి నుంచి ఎవరూ తరలించలేదు. దాంతో ఏరికోరి తెలంగాణ ప్రభుత్వంతో గొడవ పెట్టుకోవడానికి నాయకులెవరూ సిద్దం గా లేరు. మన ప్రజలు అక్కడ ఉన్నారనే సాకును చూపుతున్నారు. ఓటర్లుగా తెలంగాణలో ఉన్న సీమాంధ్ర మూలాలు ఉన్న ప్రజల బాగోగులు చూసుకోవాల్సింది ఇక్కడి ప్రభుత్వమే. అంతే తప్ప ఏపీ ప్రభుత్వానికి సంబంధం ఉండదు. వాళ్లు ఇక్కడి ఓటర్లు. ఏ రాజకీయ పార్టీ అయినా తమ ఓటర్లను కాదనుకునే అవకాశమే లేదు. అందువల్ల తమ రాష్ట్ర ప్రయోజనాలు న్యాయబద్ధమైనంతవరకూ తామే చూసుకోవాలి. అంతేకానీ తెలంగాణలో మన ప్రజలు అనే ముసుగు వేయడం అర్ధ రహితం. సన్నాయి నొక్కులే తప్ప సత్యం మాత్రం కాదు. ఇటీవల హైదరాబాద్ మునిసిపల్ ఎన్నికలో సీమాంధ్రులు నివసించే ప్రాంతాల్లోనే టీఆర్ఎస్ ఆధిక్యం సాధించింది. ఇవన్నీ పరిగణనలోకి తీసుకుంటే అక్కడి నాయకుల వాదనల్లోని డొల్లతనం తేటతెల్లమవుతుంది.మరో వైపు తెలంగాణలో కేసీఆర్ సెగ రాజేసిన నిప్పు మళ్లీ తనకే అంటుకునే ప్రమాదం కనిపిస్తోంది. బీజేపీ, కాంగ్రెసు నాయకులు కొత్త డిమాండ్లు తెస్తూ టీఆర్ఎస్ పై ఆధిక్యానికి ప్రయత్నిస్తున్నారు. అధికార పార్టీ వెనక్కి వెళ్లలేని పరిస్థితి కల్పిస్తున్నారు. మూడింట రెండు వంతుల కృష్ణానదీ పరివాహక ప్రాంతం తెలంగాణలో ఉంది. (మిగతా 2లో..)



## నేను అలా అనలేదు: ఈటల

కరీంనగర్: తనపై తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. రైతు బంధు వద్దని అనలేదని, ఐటీ కట్టేవారికి మాత్రమే వద్దన్నానని చెప్పారు. తనపై మావోయిస్టు పార్టీ రాసింది నిజమైన లేఖ కాదని, అది సృష్టించారని పేర్కొన్నారు. ఓ కులం, మతం, వర్గం ఓట్లు తనకు అక్కర్లేదని అనలేదన్నారు. సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ వైరల్ చేస్తున్నారని మండిపడ్డారు.


## తెలంగాణలో అన్ని వర్గాల అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యం: తలసాని



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కేవలం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తోనే సాధ్యమని పశుసంవర్ధక, మత్స్య, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం తన నివాసంలో హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని వీణవంక మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 100 మంది కాంగ్రెస్ నుండి టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ యాదవ్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.కులవృత్తు లపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి ప్రభుత్వ పరంగా చేయూతనిస్తూ వారి అభ్యున్నతికి అండగా నిలుస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలతో రోజురోజుకు టీఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజాదరణ పెరుగుతుందని అన్నారు. రానున్న హుజూరాబాద్ ఉప ఎన్నికలలో టీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని చెప్పారు.

## తెలంగాణలో కెనడా సంస్థ

# రూ.740కోట్ల భారీ పెట్టుబడి



హైదరాబాద్,జులై 07, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణలో అంతర్జాతీయ సంస్థల నుంచి భారీ పెట్టుబడులు కొనసాగుతున్నాయి. తాజాగా కెనడాకు చెందిన ఇవాన్ హెూ కేంబ్రిడ్జ్ అండ్ లైట్ హౌస్ కాంటన్ జీనోమ్ వ్యాలీలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. సుమారు 100 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 740కోట్లు) పెట్టుబడి పెడుతున్నట్లు ప్రకటించింది. కెనడాకు చెందిన సంస్థ సుమారు 10 లక్షల స్క్వేర్ ఫీట్ల విస్తీర్ణంలో ల్యాబ్ స్పేస్‌లో ఈ పెట్టుబడిని వినియోగించనున్నట్లు తెలిపింది. ఈ మేరకు సంస్థ రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌తో.. ఇవాన్ హెూ కేంబ్రిడ్జ్ అండ్ లైట్ హౌస్ కాంటన్ ఇండియా ఎండీ చాణక్య చక్రవర్తి, సంస్థ సీనియర్ ప్రతినిధులు శిల్పి చౌదరి, హరే కృష్ణ, సంకేత్ సిన్హా సమావేశమయ్యారు
ఈ సందర్భంగా తమ సంస్థ జీనోమ్ వ్యాలీలో ఉన్న ఎంయన్ పార్క్‌లో పెట్టుబడి పెడుతున్నట్లు కంపెనీ మంత్రికి తెలిపింది. (మిగతా 2లో..)

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్టనర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

# ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక వసతులు కల్పించాలి: ఎస్ఎఫ్ఐ



మంచిర్యాల టౌన్, జూలై07, ప్రజాపాలన:మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండలంలోని వెంకట్రావు పేట గ్రామానికి పల్లె ప్రగతి కార్యక్రమానికి వచ్చినటువంటి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు కి భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం రోజున వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ గారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ విద్యాసంస్థలల్లో విద్యార్థులు లేరనే సాకుతోటి రిలేజైషన్ పేరుతో రాష్ట్రంలోనే దాదాపు ఏడు వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే దిశగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. రాష్ట్రంలో కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్య అమలు చేయాలి.సంక్షేమ హాస్టళ్లకు నిధులు కేటాయించాలి. గ్రామాల్లో ఉన్నటువంటి ప్రతి అంగన్వాడీ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం బోధనను అమలు చేయాలి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి.రాష్ట్రంలో కరోనా వచ్చిన అప్పటి నుండి ఇప్పటి వరకు రాష్టంలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ అన్నీ కూడా మూతబడి ఉన్నాయి.ప్రస్తుతం రాష్ట్రంలో డిగ్రీ,పీజీ, డిప్లొమా పరీక్షలు జరుగే నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా చర్యల్లో భాగంగా లోకల్ అన్ని సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు త్రాగునీరు, మూత్రశాలలు,మరుగుదొడ్లు, విద్యుత్తు సౌకర్యాలు కల్పించాలి. అదేవిధంగా జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విధులు నిర్వహించెటువంటి కామాటి, కుక్,వాచ్మెన్ మరియు వార్డెన్ పోస్టులు ఖాళీగా ఉండటంతో సంక్షేమ హాస్టల్ లో ఉండటం విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి జిల్లాలో ఖాళీగా ఉన్నటువంటి పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.సంక్షేమ హాస్టళ్లలో కనీస సౌకర్యాలు కల్పించాలి. హాస్టళ్ల ప్రారంభదశలో విద్యార్థులకు ముందస్తు చర్యలో భాగంగా వ్యాక్సినేషన్ ప్రక్రియను మొదలు పెట్టే విధంగా అధికారులు, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ విద్యార్థి సంఘం డిమాండ్ చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కన్వీనర్ శ్రీరాముల వెంకటేష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బైరం లింగన్న పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ 27వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

బెల్లంపల్లి జూలై 7 ప్రజా పాలన ప్రతినిధి: ఎమ్మార్పీఎస్ 27వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బెల్లంపల్లి పట్టణంలో ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.బుధవారం నాడు స్థానిక ఏఎంసి ఏరియాలోని ఎమ్మార్పీఎస్ జెండాను ఎగరవేసిన అనంతరం నాయకులు మాట్లాడుతూ మాదిగ హక్కుల కోసం ఏర్పడిన ఎమ్మార్పీఎస్ 27 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని ఎంతోమంది నాయకులు మాదిగ హక్కుల కోసం పోరాటాలు చేసి తమ ప్రాణాలను కోల్పోయారని వారి ఆశయాలను కొనసాగించదానికి ఎమ్మార్పీఎస్ సంస్థ మాదిగ హక్కుల సాధనకై వర్గీకరణ సాధించేవరకు ఎల్లప్పుడు పోరాటం చేస్తూనే ఉంటుందని వారన్నారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర నాయకులు మల్లారపు చిన్న రాజం,మంతెన కొమురయ్య,రత్నం అయిలయ్యా, బొంకూరి రాంచందర్,స్వామి, రజనీ కాంత్,జనగాం మల్లేష్,తిప్పారపు రాజం,ఇనుముల రాయమల్లు మరియు సభ్యులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలి



బెల్లంపల్లి జులై 7 ప్రజా పాలన ప్రతినిధి:ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని ఇప్పటికైనా వాటిని అమలు చేయాలని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బెల్లంపల్లి ఆర్డీఓకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడు తూ ముఖ్యమంత్రి గత ఎన్నికల్లో ఇచ్చిన నిరుద్యోగ భృతి, దళితులకు 3 ఎకరాల భూమి, ఇంటికో ఉద్యోగం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరు, చాలా ఏళ్లుగా బెల్లంపల్లి పట్టణంలో నివసిస్తున్న ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇస్తామని చెప్పి ఇంతవరకు అమలు చేయలేదని వాటిని వెంటనే అమలు పరచాలని అన్నారు. అలాగే రెండవ దఫా కరోనా కారణంగాప్రజలు పిట్టల్లా రాలి చనిపోవడం, మధ్యతరగతి ప్రజల జీవితాలు అస్తవ్యస్తమై వేలాది కుటుంబాలు ఉపాధి లేక రోడ్డున పడ్డా కరోనా వస్తే సరైన చికిత్స అందించలేకపోయారని ఈ పరిస్థితుల్లో కార్మికులు రైతులు సంఘటిత, అసంఘటిత మరియు ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లు, టాటా మ్యాజిక్ డ్రైవర్, చిరు వ్యాపారులు ఉపాధ్యాయులు, కరోనా వైరస్ కారణంగా ఎంతోమంది చనిపోవడం జరిగిందని అన్నారు. చనిపోయిన కుటుంబాలకు నెలకు పదివేల పెన్షన్ రూపేనా ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం కోవాలని, కరోనా వైరస్ కారణంగా చనిపోయిన వారి కుటుంబాలలో నీ పిల్లల చదువుల కొరకు 15 లక్షల రుణం ఇవ్వాలని ఉద్యోగం దొరికిన తర్వాత వాయిదాల రూపకంగా ఇచ్చిన రుణం తీసుకోవాలని, ఆటో ట్రాలీ, టాటా మ్యాజిక్ డ్రైవర్లు కరోనా కారణంగా ఆటోలు సరిగ్గా నడవక లాక్ డౌన్ వల్ల ఆర్థికంగా నష్టపోయారని వారికి నెలకు 7500 రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. నిరుద్యోగ యువత కోసం ఇస్తామన్నా రూపాయలు 3000 నిరుద్యోగ భృతి నీ తక్షణమే ఇవ్వాలని ఇంటికో ఉద్యోగం తప్పనిసరిగా ఇచ్చేందుకు ఆదేశాలు జారీ చేయాలని, వారు కోరారు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, 57 ఏళ్ల ఉన్న వృద్ధులకు పెన్షన్ వెంటనే మంజూరు చేయాలని, సింగరేణి కార్మికులకు ఎవరి క్వార్టర్ వారికి చెందేలా మరియు కార్మికులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని, క రోనా వైరస్ ను ఆరోగ్య శ్రీ లో చేర్చాలని కొత్త రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులను స్వీకరించాలని వారు డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని పక్షంలో తెలుగుదేశం పార్టీ బెల్లంపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామనివారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు టీ, మనీ రామ్ సింగ్, ఏరియా అధ్యక్షులు సిరికొండ కనకయ్య, బొల్లు మల్లయ్య, ఆర్, గంగాధర్ గౌడ్, ఎం డి హసన్, సిహెచ్ ప్రకాష్, వెంబడి రాములు, శ్రీహరి, ఇ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు లేని గొల్లగూడెం గా తీర్చిదిద్దుతా: సర్పంచ్ కృష్ణవేణి





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్. జులై 7 .ప్రజా పాలన, ప్రతినిధి :సుజాతనగర్ మండలం లోని గొల్ల గూడెం గ్రామంలో పల్లె ప్రగతి లో భాగంగా బుధవారం సుజాతనగర్ సర్పంచ్ సిక కృష్ణవేణి పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ మీరాబి విధిగా గ్రామంలో తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోరింగ్ ల వద్ద అపరిశుభ్రంగా ఉన్నటువంటి చెత్త తొలగించి ప్లాట్ ఫారం ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు.వర్షాకాలం సీజనల్ వ్యాధులు రాకుండా అందరూ తమ ఇళ్ల వద్ద మురికి నీరు ని నిల్వ లేకుండా ప్రతి ఒక్కరు చూసుకోవాలని అని తెలిపారు.డ్రైనేజీ లలో పూడిక తీస్తామని అన్నారు లూజ్ కరెంట్ వైర్లను సరి చేపిస్తా మని అవసరమైన చోట కొత్త స్తంభాలు వేస్తామని ఆమె అన్నారు ,ప్రధాన రహదారి వీధిలోని మట్టి రోడ్లు రోడ్లు మంజూరయ్యే లా ఉన్నత అధికారులకు ప్రజాప్రతినిధుల దృష్టికి సమస్యలను తీసుకెళ్తామని అన్నారు గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి కి తీసుకు వస్తే వెంటనే పరిష్కరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బత్తుల మానస, వార్డ్ నెంబర్ రజిని ,వి.వో .ఏ, సుజాత ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చలో కలెక్టరేట్ జయప్రదం చేయండి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం, జూలై7. ప్రజా పాలన ప్రతినిధి : కాంట్రాక్ట్ కార్మికులందరికీ పీఆర్సీ అమలుచేయాల ని మరియు అసంఘటి తరంగం కార్మికుల సమ స్యల పరిష్కారానికై 10 న చలో కలెక్టరేట్ జయప్రదం చేయండి. ఐ ఎఫ్. టి యు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.సంజీవ్ పిలుపు.భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఐఎఫ్ టి యు కార్యాలయంలో బుధవారం పి.సతీష్ అధ్యక్షతన అసంఘటితరంగ కార్మికుల సమాసమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.సంజీవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ .ముఖ్యమంత్రి హామీ ప్రకారం కాంట్రాక్టు కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పదకొండవ పిఆర్సి లో కనీస వేతనం బేసికన్ పరిగణలోకి తీసుకోకుం డా కార్మికులకు తీవ్రమై న అన్యాయం చేశారని అన్నారు. పెంచిన పియర్స్ జీతం కూడా ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కేజీబీవీ, మరియుగ్రామపంచాయితీ,ఆర్టీసీ,మిషన్ భగీరథ తదితర రంగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ .ఔట్సోర్సింగ్ కార్మికులకు పి ఆర్ సి లో పెరిగిన జీతం అమలు కావడం లేదని ఇది దుర్మార్గమైన చర్య అని అన్నారు. సింగరేణి లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల కనీస వేతనాల పెంపుదల చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.మోటార్. హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఈ రంగంలో పనిచేస్తున్న50సంవత్సరాల కార్మికులకు ఆసరా పింఛన్ వర్తింపజే యాల ని డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారం కోసం కార్మిక వర్గం ఈ నెల 10 వ తారీఖున జరిగే కొత్తగూడెం కలెక్టరేట్ ఆఫీస్ వద్దా జరిగే ధర్నాలో జిల్లా కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లానాయకులు పెద్ద బోయిన సతీష్. శివశంకర్ సత్యనారాయణ లోహిత్ శ్రీకాంత్ . రాజు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో : రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి,జూలై 7, ప్రజాపాలన : ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందుండే విధంగా ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు చేపట్టి అమలు చేస్తున్న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, న్యాయ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు బాల్క సుమన్, జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి, జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి, శాసన మండలి సభ్యులు పురాణం సతీష్, జిల్లా పరిషత్ చైర్పర్మన్ నల్లాల భాగ్యలక్ష్మి, ట్రైనీ కలెక్టర్ ప్రతిభా సింగ్ తో కలిసి హాజరయ్యారు. కిష్టంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి దృష్ట్యా ప్రభుత్వం పల్లెప్రగతి కార్యక్రమం చేపట్టి అమలు చేస్తుందని, ఈ నేపథ్యంలో 4వ విడతలో ప్రతి గ్రామం పరిశుభ్రంగా, పచ్చదనంతో విలసిల్లాలని అన్నారు. వర్షాకాలం కావడంతో అంటువ్యాధులు ప్రబలకుండా



అధికార యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఏ విద్యార్థి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళకుండా ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు. తెలంగాణ హరితహారం కార్యక్రమంలో భాగంగా నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని, ప్రతి ఇంట్లో 6 మొక్కలు నాటి సంరక్షించే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. అర్హులైన ప్రతి నిరుపేదకు ఇల్లు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్న మంత్రి 40 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి మిషన్ భగీరథ ద్వారా గోదావరి నది నుండి ప్రతి నివాసానికి త్రాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యతనిస్తూ రైతుబంధు, రైతు భీమా పథకాలు అమలు చేయడంతో పాటు 10 వేల కోట్ల రూపాయలు అర్హులైన రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని, పట్టణాల ఆధునీకరణ కోసం పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా 10 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని, ప్రభుత్వ ఆసుపత్రులలో పేద వారికి మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. దళిత సాధికారత పథకం ద్వారా అర్హులైన దళిత కుటుంబాలకు 10 లక్షల రూపాయలు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర అటవీ శాఖ మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన పల్లెప్రగతి 4వ విడత కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నుండి జిల్లా కలెక్టర్ వరకు అధికారులు ప్రత్యేక చొరవ చూపడం చాలా సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. పల్లెప్రగతితో గ్రామాలన్నీ బాగుపడ్డాయని తెలిపారు. 7 కోట్ల మొక్కలు అడవులలో పెంచడం జరుగుతుందని, 15 వేల నర్సరీలలో మొక్కలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరు నాటిన మొక్కలు సంరక్షించడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాష్ట్రంలో పల్లెప్రగతి కార్యక్రమంలో 12 వేల గ్రామాలలో ప్రజల భాగస్వామ్యంతో మహా యజ్ఞంలా సాగుతుందని, పల్లెసీమలు అభివృద్ధి దిశగా వివిధ రకాల కమిటీలు వేసి కార్యచరణ రూపొందించాలని అన్నారు.అనంతరం భీమారం మండలంలోని జోడువాగు సమీపంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి, ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా మార్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షుడిగా.. రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం

(మొదటి పేజీ తరువాయి)

కమిటి చైర్మన్ మధుయాష్కీ, వర్కింగ్ ప్రెసిడెంట్లు గీతారెడ్డి, అజారుద్దీన్, జగ్గారెడ్డి, మహేష్ గౌడ్, అంజన్ కుమార్ యాదవ్, టి.కాంగ్రెస్ నేతలు ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, పొన్నాల లక్ష్మయ్య, దామోదర రాజనర్సింహ, జానారెడ్డి, వంశీచంద్ రెడ్డి, సంపత్ కుమార్, దాసోజు శ్రావణ్, మల్లు రవి, సీతక్క తదితరులు హాజరయ్యారు. కాగా కుమార్తె జయారెడ్డితో కలిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు రేవంత్‌ను అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున గాంధీభవన్‌కు తరలివచ్చారు.అంతకుముందు రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం తన నివాసం నుంచి ర్యాలీగా బయలుదేరి జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మ గుడికి చేరుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆశీర్వచనం అందించారు. తర్వాత అక్కడి నుంచి రేవంత్ ర్యాలీగా గాంధీభవన్‌కు చేరుకున్నారు.

## జలజగడానికి ఫుల్ స్టాప్ ఎప్పుడు..?

(మొదటి పేజీ తరువాయి)

అందువల్ల అసలు 811 టీఎంసీల్లో అయిదు వందల టీఎంసీలు ఈ రాష్ట్రానికే చెందాలని బీజేపీ పట్టుబడుతోంది. సగం, సగం నిష్పత్తిలో పంచుకోవాలన్న కేసీఆర్ వాదనకు ఇది మరో కోణం. 2015లో కేంద్ర జలవనరుల శాఖ ఆధ్వర్యంలోనే ఇరు రాష్ట్రాల మంత్రులు నీటి పంపకాలపై ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఇప్పుడు మళ్లీ కేంద్రమే నాయకత్వం వహించాలి. కానీ తాజా పరిస్థితుల్లో శాంతంగా చర్చించేందుకు తెలంగాణ అంగీకరించే వాతావరణమే లేదు. కాంగ్రెసు నేత రేవంత్ రెడ్డి మరో విచిత్రమైన డిమాండ్ ముందుకు తెచ్చారు. కేసీఆర్, కేటీఆర్ లు ఢిల్లీలో ఆమరణ దీక్ష చేయాలని, తాము మద్దతు ఇస్తామంటూ ప్రతిపాదించారు. ఆచరణ సాధ్యం కాని ఈ వింత వాదనతో టీఆర్ఎస్ ను, బీజేపీని ఇరుకున పెట్టాలనేది ఆయన ఆంతర్యం. ఒకవేళ రేవంత్ చొరవ తీసుకుని తెలంగాణ హక్కులు అనే పేరిట ఢిల్లీలో గలాటా చేస్తే టీఆర్ఎస్ ఇరకాటంలో పడుతుంది. ముందు నుయ్యి వెనక గొయ్యిగా మారుతుంది. రేవంత్ ను సమర్థించలేదు. అలాగని మౌనం వహిస్తే ప్రజల్లో అధికార పార్టీ పలచన అవుతుంది.ఇరు రాష్ట్రాలు రాజకీయం చేస్తున్నాయి. పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. వాస్తవాలేమిటో తేల్చే అస్త్రాలు కేంద్రం వద్ద ఎన్నో ఉన్నాయి. ఆరోపణలు వచ్చిన ప్రాజెక్టులు, అంశాలన్నిటిపైనా కృష్ణా రివర్ బోర్డు పరిశీలన చేసి ప్రత్యక్ష సందర్శనంతో నిగ్గు తేలిస్తే సరిపోతుంది. అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణ తమ రాష్ట్రాల్లో బోర్డు పర్యటించడానికి సుముఖంగా లేవు. అంటే ఏదో పితలాటకం ఉంది. పోతిరెడ్డి పాడు విస్తరణ లేదు. కేవలం ప్రవాహ వేగాన్ని మాత్రమే పెంచుతున్నామంటోంది ఏపీ ప్రభుత్వం. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు తనిఖీలకు అంగీకరించాలని పట్టుబడుతోంది తెలంగాణ ప్రభుత్వం. గుప్పెట మూసి ఉంచి రాజకీయ వివాదాలతో కాల క్షేపం చేయడం కంటే మొత్తంగా ఆరోపణలున్న ప్రాజెక్టులన్నిటినీ విచారణ పరిధిలోకి తేవడం ఉత్తమం. తాత్కాలిక ప్రయోజనాల కోసం రెండు రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న రాజకీయ పార్టీలు, ప్రతిపక్షాలు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టుకుంటున్నాయి. దీనికి శాశ్వత పరిష్కారాన్ని కేంద్రమే చూపాలి. అయితే బీజేపీ పెద్దలు సైతం ఈ గొడవలో తమకు కలిసి వచ్చే అంశాలేమిటనే లెక్కల్లో మునిగి తేలుతున్నారు. అందుకే ఈ వివాదానికి ఫుల్ స్టాప్ సంగతి దేవుడెరుగు, కనీసం కామాలు కూడా ఉండకపోవచ్చుననిపిస్తోంది.

## రూ.740కోట్ల భారీ పెట్టుబడి

(మొదటి పేజీ తరువాయి)

కెనెడియన్ ఫండ్ దక్షిణాసియాలో లైఫ్ సైన్సెస్ రంగంలో భారీ పెట్టుబడి పెట్టడం ఇదే మొదటిసారి అని కంపెనీ పేర్కొంది. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. ఈ రోజు ఇవాన్ హో కేంబ్రిడ్జ్ భారీ పెట్టుబడి లైఫ్ సైన్సెస్ రంగ మౌలిక వసతుల కల్పనలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. భారతదేశం అతిపెద్ద లైఫ్ సైన్సెస్ రంగ పరిశోధన, అభివృద్ధి క్లస్టర్ అయిన జీనోమ్ వ్యాలీలో ఇప్పటికే 200కుపైగా లైఫ్ సైన్సెస్ కంపెనీలు తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. తాజాగా ఈ పెట్టుబడి ద్వారా ప్రభుత్వం లైఫ్ సైన్సెస్ రంగంపై దృష్టికి ఊతమిస్తుందన్నారు. పెట్టుబడులతో జీనోమ్ వ్యాలీలో మరింత లాబొరేటరీ స్పేస్ పెరగడంతో పాటు పరిశోధన, అభివృద్ధి, లైఫ్ సైన్సెస్ అనుబంధ రంగాల మౌలిక వసతులు రానున్న కాలంలో మరింతగా పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చిన కంపెనీకి మంత్రి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. కంపెనీకి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను ప్రభుత్వం తరఫున అందిస్తామని కంపెనీ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. జీనోమ్ వ్యాలీలో ఉన్న ఎంయన్ పార్క్‌లో తమ సంస్థ పెడుతున్న 100 మిలియన్ డాలర్ల పెట్టుబడితో హైదరాబాద్‌తో పాటు భారత ప్రపంచ లైఫ్ సైన్సెస్ రంగంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటుందన్న నమ్మకాన్ని కంపెనీ ఎండీ చాణక్య చక్రవర్తి వ్యక్తం చేశారు. వర్చువల్ సమావేశంలో పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, డైరెక్టర్ లైఫ్ సైన్సెస్ శక్తి నాగప్పన్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్లకు హామీ ఇచ్చిన విద్యా శాఖ మంత్రి:సబితా ఇంద్రారెడ్డి

పరిగి 7 జూలై ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణ మోడల్ స్కూల్లో పని చేస్తున్న ఫిజికల్ డైరెక్టర్లు బుధవారం తెలంగాణ రాష్ట్ర విద్యశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వికారాబాద్ జిల్లా పరిగిలో తమ సర్వీస్ను రీఎంగేజ్ పునరుద్ధరించాలని మోడల్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్లు కలవడం జరిగింది. మోడల్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ.. 2013 సంవత్సరం నుంచి మోడల్ స్కూల్స్ లో ఔట్సోర్సింగ్ ఫిజికల్ డైరెక్టర్లుగా విధులను నిర్వహిస్తున్నాం. ప్రతి సంవత్సరం మమ్మల్ని ఏప్రిల్ నెల పాఠశాల చివరి పనిదినం టర్మినేట్ చేసి మళ్లీ పాఠశాల పునఃప్రారంభం జూన్ 1 నుంచి విధుల్లోకి తీసుకుంటారు. ఈ సంవత్సరం మాతో పనిచేస్తున్న వారందరిని రీఎంగేజ్ చేసి వారికి జీతాలు చెల్లిస్తున్నారు. కానీ మమ్మల్ని పక్కన పెట్టారు అన్నారు మాకు ప్రతినెలా ఈపీఎఫ్, ఈఎస్ఐ కట్ అవుతుంది. ఇంకా మరో నెల ఈపీఎఫ్ కట్టకుంటే అకౌంట్స్ ల్యాప్స్ అయ్యే ప్రమాదం ఉంది. దీంతో మా ఉద్యోగానికి మా సర్వీస్కు నష్టం వాటిల్లే అవకాశముంది. ప్రభుత్వం స్పందించి మాకు న్యాయం చేయాలని కోరారు దీంతో స్పందించిన విద్యాశాఖ మంత్రి వెంటనే రి ఎంగేజ్ ఆర్డర్స్ ఇప్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరేష్, హనుమంతు, వెంకటయ్య, కృష్ణారెడ్డి, శ్రీనివాస్,ఆంజనేయులు, తెలంగాణ మోడల్ స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాల్గొన్నారు

## జిల్లాలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు...



జగిత్యాల, జులై 07 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలోని తహశీల్ చౌరస్తా గాంధీనగర్ జిల్లాలోని వివిధ మండలాలు గ్రామాల్లో దండోరా ఎమ్మార్పీఎస్ 27వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాలను ఎగరేసి ఏబీసీడి వర్గీకరణ చేపట్టలని నినాదాలు చేశారు. అనంతరం మాట్లాడుతూ ఉద్యమం 1994 నుండి ఇప్పటి వరకు ప్రకాశం జిల్లా ఇదుమూడి నుండి ఢిల్లీలోని జంతర్ మంతర్ వరకు వర్గీకరణలో భాగంగా ఎన్నో పోరాటాలు చేయడం జరిగిందని అన్నారు. మాదిగల ఆత్మగౌరం కోసం నిరంతరం పోరాడే వ్యక్తి మందకృష్ణ మాదిగ అని మాదిగలకు పెద్దదిక్కు మందకృష్ణ మాదిగనే అని కొనియాడారు. మాదిగ మాదిగ ఉపకులాలు విద్య ఉద్యోగ రాజకీయ ఆర్థిక రంగాలలో సమాన అవకాశాలు రావాలంటె వర్గీకరణ ఒక్కటె మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ దుమాల గంగారాం మాదిగ బాలే శంకర్ మాదిగ నక్క జీవన్ మాదిగ సారంగాపూర్ బీరుపూర్ కన్వీనర్లు బెజ్జంకి సతీష్ మాదిగ బదినపల్లి శంకర్ మాదిగ పడిగెల మల్లయ్య మాదిగ బొల్లారపు దివాకర్ గిరిధర్ నక్క సతీష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రగతి హరితహారంలో మొక్కలు పంపిణీ



జగిత్యాల, జులై 07 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలోని 7వ రోజున 21,37,28వ వార్డులలో పట్టణప్రగతి హరితాహారం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణి మొక్కలు నాటారు. అనంతరం వార్డులో పర్యటించి ఇంటింటా మొక్కలను పంపిణీ చేశారు. 34వ వార్డులో కౌన్సిలర్ పిట్ట ధర్మరాజుతో కలిసి హరితహారం కార్యక్రమంలో పాల్గొని శ్రావణి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మరుతి ప్రసాద్ స్థానిక కౌన్సిలర్ అల్లే గంగాసాగర్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ కౌన్సిలర్ కూతురు రాజేష్ కోరే గంగమల్లు మేక పద్మ పంబాల రాము నాయకులూ నాగుల కిషన్ గౌడ్ దుమాల రాజ్ కుమార్ పర్వీన భాజీ అజ్జు భాయ్ వార్డు సభ్యులు ఏఈ ఆయుబ్ ఖాన్ బండారు నరేందర్ హరితహారం ఇంచార్జి విద్యాసాగర్ రావు మున్సిపల్ మెప్మా సిబ్బంది వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాలమహానాడు కోరుట్ల డివిజన్ కమిటీ అధ్యక్షుడి ఎన్నిక



కోరుట్ల, జూలై 07 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో జగిత్యాల లోని ప్రెస్ క్లబ్ లో కోరుట్ల డివిజన్ కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. కోరుట్ల డివిజన్ మాల మహానాడు అధ్యక్షునిగా పుప్పాల గంగారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని జిల్లా అధ్యక్షులు యాదాద్రి శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్రమం లో జగిత్యాల జిల్లా మీడియా ఇంచార్జ్ నీరటి గంగాధర్, జగిత్యాల మాలమహానాడు పట్టణ అధ్యక్షులు కమలాకర్, ఉపాధ్యక్షుడు నర్ర శంకర్ ,జిల్లా కోశాధికారి కంటే అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట గంగాధర్ మరియు జిల్లా మాలమహానాడు సభ్యులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి ఉప్పల్ నుంచి భారీగా తరలిన కాంగ్రెస్ నాయకులు



వేడిపల్లి, జూలై 7 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్ర పీసీసీ చీఫ్ గా మల్కాజిగిరి ఎంపీ రేవంత్ రెడ్డి గాంధీభవన్లో ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ఉప్పల్ నుంచి మాజీ కార్పొరేటర్, సీనియర్ కాంగ్రెస్ నేత మందుముల పరమేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తెల్కల మోహన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్, బోరంపేట కృష్ణ, తవిడబోయిన గిరిబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో గాంధీ భవన్ కు తరలి వెళ్ళారు.



## కుల ధ్రువీకరణ పై నిర్లక్ష్యం

జన్నారం జులై 7 ప్రజా పాలన ప్రతినిధి మండలంలో గల చుట్టుప్రక్కల ఉన్న ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇంతకుముందు ఉన్న తాసిల్దార్ లో వారం రోజులలో రేషన్ కార్డు కార్డు పెడితే ఇచ్చేవారని కానీ ఇప్పుడు ఉన్న తాసిల్దార్ నెలలు గడుస్తున్నా కుల ధ్రువీకరణ పత్రాలకు సంబంధించి డాక్యుమెంట్లు పెట్టిన కానీ ఇవ్వడం లేదని తుడుందెబ్బ నాయకులు రాజేశ్వరరావు రాజ్కుమార్ లో ఆరోపించారు బుధవారం వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కుల ధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన డాక్యుమెంట్లను చూసి కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని లేనియెడల కార్యాలయం ముందు తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు,

## గ్రామాల అభివృద్ధి తో రాష్ట్ర అభివృద్ధి



వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామంలో రైతు వేదిక, డంపింగ్ యార్డ్,పల్లె ప్రకృతి వనం,సిసి రోడ్లు, వైకుంతదామా లను మరియు దాసిరెడ్డి గూడెం గ్రామంలో వాటర్ ఫిల్టర్ ను ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డిల చేతుల మీదుగా ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని, గ్రామాల అభివృద్ధి తోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని,గ్రామాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందంజలో ఉందన్నారు.గ్రామంలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు కోఆర్డినేటర్ అమరేందర్, ఎంపీపీ నూతి రమేష్ రాజు, జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి,వైస్ ఎంపీపీ బాత రాజు ఉమా బాలనరసింహ,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు డేగల పాండు యాదవ్, సర్పంచులు తుమ్మల వెంకట్ రెడ్డి,కొమురెల్లి సరితా సంజీవరెడ్డి,గూడూరు శివశాంతిరెడ్డి,ఎంపీటీసీలు చేగురి భారతమ్మ గోపాల్, నోముల మల్లేష్,తహసీల్దార్ కె నాగలక్ష్మి,ఎంపీడీవో లెక్కల గీతా రెడ్డి,ఆర్ ఐ కరుణాకర్ రెడ్డి,రెవిన్యూ సిబ్బంది,గ్రామ పంచాయతీ వార్డ్ నెంబర్లు,సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని వలిగొండ మండల కురుమ సంఘం మాజీ అధ్యక్షులు ఈతాప రాములు డిమాండ్ చేశారు.తెలంగాణ సాయుధ పోరాటాన్ని రగిలించిన దొడ్డి కొమురయ్యను తెలంగాణలో కొంతమంది అవమానించడం దురదృష్టకరమన్నారు. మహనీయులను అవమానించిన వారిని కఠినంగా శిక్షించడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

## పట్టణ ప్రగతిలో భాగంగా చెత్త బుట్టలు, మొక్కలు పంపిణీ



మందమర్రి జూలై 7 ప్రజాపాలన న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా మందమర్రి పట్టణంలోని ప్రాణహిత కాలనీలో చెత్త బుట్టలను, మొక్కలను స్థానిక మున్సిపల్ కమీషనర్ గద్దె రాజు, ఎస్ ఐ భూమేష్ లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని చెత్త ను ఎప్పటి కప్పుడు చెత్తబుట్టలలో వేయాలని, నీటిని నిలువ వుంచకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు తెలిపారు. ప్రతీ ఒక్కరూ ఇంటికి ఆరు మొక్కలు చొప్పున తప్పని సరిగా పెంచాలని అవి మనకు తెలియకుండానే మనకు ఆరోగ్యాన్ని ఇస్తాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ ఎస్ నాయకులు జె రవీందర్, స్పెషల్ ఆఫీసర్ కళ్యాణ్ చక్రవర్తి 4వార్డు సమన్వయ కర్త తోట సురేందర్, నియోజక వర్గ యూత్ జనరల్ సెక్రటరీ బట్టురాజ్ కుమార్, టి బిజికెఎస్ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులే లక్ష్యం:వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ జూలై 07 ప్రజాపాలన బ్యూరో :పట్టణ రూపురేఖలను మార్చి, ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 3వ, 15వ వార్డుల కౌన్సిలర్లు మాసనగారి మంజుల ముత్యం రెడ్డి, చిట్యాల అనంతరెడ్డిల ఆధ్వర్యంలో పట్టణ ప్రగతిలో భాగంగా మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగర పారిశుధ్యం మన చేతుల్లోనే ఉందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు పట్టణ పరిశుభ్రత పాటించాలని సూచించారు. చెత్తరహిత మున్సిపల్ గా మార్చాలనే లక్ష్యం అందరి బాధ్యత అని హితవు పలికారు. ఏడవ విడత హరిత కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేద్దామని పిలుపునిచ్చారు.

మహారాణి ఫ్యాషన్స్ క్లాత్ షో రూం ప్రారంభం :

స్వయం ఉపాధితో పాటు ఉద్యోగ అవకాశాలను సృష్టించాలని ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సూచించారు. వికారాబాద్ పట్టణంలోని నూతనంగా ఏర్పాటు చేసిన లిమహారాణి ప్యాషన్స్లి క్లాత్ షో రూమ్ ను ప్రారంభించారు. షాపు వ్యవస్థాపకులు అన్నం రాజేష్ పసుపు నూరి సత్యం గుప్తా ఆధ్వర్యంలో మహారాణి ఫ్యాషన్స్ క్లాత్ షాప్ ను ప్రారంభించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అనంత్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేష్ కుమార్, నాగేష్ గుప్త నాయకులు పాతూర్ రామ్ రెడ్డి శివారెడ్డి పేట్ పిఎసిఎస్ చైర్మన్ ముత్యం రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బుచ్చయ్య, కో ఆప్షన్ సభ్యుడు అఫ్జల్ పాష ఏఈ రాయుడు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలసీ కి వ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

**నేరాల నిర్మూలన కోసమే కార్డెన్ అండ్ సెర్చ్**
**మంచిర్యాల ఎసిపి అఖిల్ మహాజన్**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూలై07, ప్రజాపాలన :ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా నిషేధిత గుట్కాల , గుడుంబా తయారీ, బెల్టు షాపుల నిర్వహణ, ఇసుక అక్రమ రవాణా, కలప అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలు బాధపడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల ఎసిపి అఖిల్ మహాజన్ హెచ్చరించారు. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం లోని తానిమడుగు గ్రామంలో రామగుండం పోలీస్ కమిషనర్ వి.సత్యనారాయణ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఏసీపీ అఖిల్ మహాజన్, లక్షెటిపేట సిఐ నారాయణ నారక్ నేతృత్వంలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇళ్లను సోదాలు చేశారు ఎలాంటి అనుమతులు లేకుండా బెల్టుషాపు నడుపుతున్న, అక్రమంగా టేకు కలప నిల్వచేసిన, గుడుంబా తయారు చేస్తున్న ముగ్గురు వ్యక్తుల పట్టుకొని వారి పై కేసు నమోదు చేయడం చేశారు. వాహన పత్రాలు సరిగా లేని 30 మోటార్ సైకిల్లను , 2 ఆటోలను, ఒక కలప కోసే మిషిన్ ను సీజ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు.వాహనాల సంబందించిన అని ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ కలిగి ఉండాలి అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఉండి ఏదైనా ప్రమాదం జరిగిన సమయం లో ఇన్సూరెన్స్ వర్తించదని పేర్కొన్న ఆయన ఇన్సూరెన్స్ గడువు ముగియాక ముందే దానిని రినివల్ చేపించుకోవాలని సూచించారు. మహిళల భద్రతే పోలీస్ లక్ష్యం అన్నారు. మహిళల,యువతులు,చిన్నపిల్లల తో మర్యాదగా ప్రవర్తించాలి. వారిని గౌరవించాలి. మన కుటుంబ సభ్యులతో ఎంత మర్యాదగా ఉంటామో బయట వారితో కూడా అలాగే మెదలాలి అని సూచించారు.మహిళ పట్ల, చిన్న పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వారిని మానసిక, శారీరకంగా హింసించిన వారిపట్ల చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు.గ్రామంలో ఎవరైనా కొత్తవారు అనుమానా స్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే పోలీస్ లకు , డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ,వెంటనే చర్యలు చేపడతామన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డిసిపి సంజీవ్, మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,లక్షెట్టిపేట ఎస్ఐ చంద్రశేఖర్, %ూ×% లు, సిబ్బంది పాల్గొన్నారు.

## డి.జి.పి. ని కలిసిన మాలహానాడు అధ్యక్షుడు



హైదరాబాద్ జులై 7 ప్రజాపాలన: తెలంగాణ రాష్ట్ర పోలీసు హెడ్ క్వార్టర్స్ కార్యాలయంలో మహేందర్ రెడ్డి డి జి పి ని కలిసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య. పంజాగుట్ట అంబెద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు పుణ్య భాను ప్రకాష్ మరియు కార్యదర్శి వినయ్ కుమార్ తో కలిసి పంజాగుట్టలో అంబేద్కర్ విగ్రహ స్థాపన గురించి చర్చించారు. 2019 సంవత్సరం ఎప్రిల్ నాడు పంజాగుట్ట సర్కిల్ లో ప్రతిష్టించిన డా. బాబాసాహెబ్ అంబెద్కర్ గారి విగ్రహంను ధ్వంసం చేసినారు.ఈ దుర్ఘటనకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలనీ, అదే విధంగా అంబెద్కర్ గారి నూతన కాంస్య విగ్రహాన్ని పునః ప్రతిష్టించాలని కోరుతు వినతి పత్రం అందజేశారు. మాల మహానాడు, పంజాగుట్ట అంబేద్కర్ విగ్రహం కమిటీ మరియు దళిత సంఘాల ఆధ్వర్యంలో పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేయడం జరిగింది. ఆ ఫిర్యాదులను పరిశీలించి మరియు విగ్రహ ధ్వంసానికి పాల్పడిన దుండగుల పై ఎస్సీ/ఎస్టీ చట్టం 1989 ప్రకారం అట్రాసిటీ కేసులను నమోదు చేసి, నిందితులను వెంటనే అరెస్టు చేసి విచారించాలని రాష్ట్ర డి జి పి ని కోరుతూ విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు.

## లోక్ ఆదాలత్ లను సద్వినియోగం చేసుకోండి:ఏసిపి రెహ్మాన్



బెల్లంపల్లి జూలై 7 ప్రజా పాలన ప్రతినిధి:బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో వివిధ కేసుల్లో ఉన్నా ఫిర్యాదుదారులు మరియు అభియోగం మోపబడిన వ్యక్తులు రాజీకి వచ్చి కేసులను రద్దు చేసుకునే విధంగా లోక్ అదాలత్ లను ఉపయోగించుకోవాలని బెల్లంపల్లి ఏసిపి రెహ్మాన్ తెలిపారు.బుధవారం నాడు ఆయన ప్రకటన విడుదల చేస్తూ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బెల్లంపల్లి సబ్ డివిజన్ లో గల తాండూర్, బెల్లంపల్లి, మందమర్రి, దేవాపూర్, పోలీస్ స్టేషన్స్ పరిధిలో ఉన్నటువంటి ఫిర్యాదుదారులు మరియు అభియోగం మోపబడిన వ్యక్తులు వారి కేసుల విషయమై రాజితో పరిష్కరించుకునే విధంగా ఆసక్తిగలవారు ఈ నెల 10వ తేదీన బెల్లంపల్లి మరియు మంచిర్యాల కోర్టులలో జరిగే లోక్ అదాలత్ లకు హాజరై వారి కేసులను పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు.ఈ లోక్ అదాలతులలో పోలీస్ స్టేషన్లలో నమోదైన చార్జిషీట్ దాఖలు అయినా రాజీ కి అనుకూలమైన సెక్షన్ లో ఉన్న కేసులను మరియు లాక్డౌన్ సమయంలో విధించినటువంటి కేసులను పరిష్కరించుకోవాలని ఈ విషయమై సంబంధిత పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ను గాని కోర్టు కానిస్టేబుల్ ను గాని సంప్రదించి ఆయా కేసులను పరిష్కరించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## 2లక్షల ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలి



పాలేరు జూలై 7 (ప్రజాపాలన ప్రతినిధి) :ఖాళీగా ఉన్న 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి. నిరుద్యోగులకు ఇప్పటి వరకు చెల్లించాలసిన 31 నెలల నిరుద్యోగభృతి రూ.93,496 ప్రభుత్వం తక్షణమే చెల్లించాలి అని డిమెండ్ చేస్తూ ప్రదర్శన చెయ్యడం జరిగింది..

బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అనంతు ఉపేందర్

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షకీలా పల్లి మునేష్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్ర దేశి రామకృష్ణ దుద్దుకూరు కార్తీక్ జిల్లా కార్యదర్శి చిలకల నాని నల్లమలుపు శ్రీనివాస్ వన్ టౌన్ అధ్యక్షుడు దాసరి శివ బిజెపి ప్రధాన కార్యదర్శి అర్బన్ టౌన్ బీజేవైఎం అధ్యక్షులు వల్లాల రమేష్ కృష్ణ మైనార్టీ మోర్చా జిల్లా అన్వర్ ఖాన్ గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు విక్రమ్ జాదవ్ఏపూరి నాగేశ్వరరావు చందు ప్రవీణ్ మణికంఠ జగదీష్ ప్రధాన కార్యదర్శి వసంత్ వీరబాబు రాజేష్ శోభన్ నరేష్ సుమంత్ నవీన్ బీజేవైఎం ముఖ్య నాయకులు పాల్గొన్నారు జగదీష్




మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)




జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేద్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయుతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 08, జులై 2021

# ఎవరికోసం ఈ రాజ్యాంగం?

భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి ఏడు దశా బ్దాలు గడిచిపోయినప్పటికీ దేశ ప్రజల జీవించే హక్కు గురించి, ప్రాథమిక హక్కుల గురించి ఇంకా చర్చిస్తున్నారంటే మన ప్రజాస్వామ్యం పరిణతి చెందలేదా, మన రాజకీయ నాయకులకు ప్రజాస్వామ్య విలువలు అర్థం కాలేదా, అసలు మన రాజ్యాంగమే విలువను కోల్పోతున్నదా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. 1950లో రాజ్యాంగం అమలులోకి వచ్చిన కొద్ది రోజులకే ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు ఏకె గోపాలన్‌ను పి.డి. చట్టం క్రింద అరెస్టు చేయడం గురించి సుప్రీంకోర్టు విచారిస్తూ జీవించే హక్కు గురించి అత్యంత కీలకమైన ప్రశ్నలను లేవనెత్తింది. రాజ్యాంగం అనేది ఒక పుస్తకానికే పరిమితం కాదని, రాజ్యాంగంలోని వ్యక్తి స్వేచ్ఛకు సంబంధించిన 19, 20, 21 అధికరణలను కలిసికట్టుగా అధ్యయనం చేస్తే ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం అనేది నిలబడదని అప్పుడే దక్షిణాది నుంచి వచ్చిన న్యాయవాది ఎంకె నంబియార్ స్పష్టంగా వాదించారు. ఆయన వాదనలతో ఏకీభవిస్తూ పి.డి. చట్టంలోని రెండు క్రూరమైన సెక్షన్లను రాజ్యాంగ వ్యతిరేకంగా సుప్రీంకోర్టు ప్రకటించింది. ముఖ్యంగా అరెస్టుకు కారణాలు చెప్పకూడదనే నిబంధనను కొట్టి వేసింది. ఎమర్జెన్సీ తర్వాత మేనకా గాంధీ కేసులో వ్యక్తి స్వేచ్ఛకు మరింత విస్తృతార్థాన్ని కల్పిస్తూ వ్యక్తి స్వేచ్ఛను జీవించే హక్కు, వాక్ స్వాతంత్ర్యం, చట్టం ముందు అందరూ సమానులే అన్న హక్కును కలిపి చూడాలని స్పష్టం చేసింది. 1950లో వ్యక్తి స్వేచ్ఛ గురించి ఘంటాపథంగా సుప్రీంకోర్టులో చెప్పిన నంబియార్ ఎవరో కాదు ప్రస్తుత అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ తండ్రి! నాటితో పోలిస్తే నేడు వ్యక్తి స్వేచ్ఛకు అర్థాలు మారిపోయాయి. నాడు కేవలం పి.డి. చట్టం గురించే అంత గందరగోళం జరిగితే ఇప్పుడు అంతకంటే క్రూరమైన చట్టాలు వచ్చాయి. రాజ్యాంగంలోని 21, 22 అధికరణలు విలువ కోల్పోయినవా అన్న అభిప్రాయం తాజాగా వ్యక్తమవుతోంది. స్టాన్ స్వామి అనే ఆదివాసీ హక్కుల ఉద్యమకారుడు పోలీస్ కస్టడీలో మరణించడం, పౌరసత్వ చట్టాన్ని వ్యతిరేకించినందుకు అస్సాంలో అఖిల్ గొగోయ్ అనే కార్యకర్తను 18 నెలల పాటు యుఏపిఏ చట్టం క్రింద జైలులో నిర్బంధించడం, ఇటీవల ముగ్గురు విద్యార్థి కార్యకర్తలను విడుదల చేస్తూ ఢిల్లీ హైకోర్టు ఈ చట్టంలోని బెయిల్ నిబంధలను ప్రశ్నించడం మొదలైన అనేక ఉదంతాలు గత రెండు సంవత్సరాలుగా రాజ్యాంగాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నట్లు స్పష్టం చేస్తున్నాయి. ప్రభుత్వం కొందరు వ్యక్తులు నేరాలు చేస్తున్నారని భావించవచ్చు. అయితే ఆ నేరాలను నిర్ధారించేందుకు చట్టాలను, సెక్షన్లను ఆపాదించడం, దుర్మార్గంగా, అమానుషంగా వ్యవహరించడం, వేగవంతంగా విచారణ జరపకుండా ఏళ్ల తరబడి జైళ్లలో నిర్బంధించడం, భద్రతాధికారులు విశృంఖలంగా వ్యవహరించడాన్ని అనుమతించడం మొదలైన వాటిని బట్టి రాజ్యాంగం అంటే ఈ ప్రభుత్వానికి ఏమాత్రం గౌరవం లేదన్న అభిప్రాయానికి ఆస్కారం కలుగుతోంది. ఒక వ్యక్తిని సుదీర్ఘకాలం విచారణలో ఉన్న ఖైదీగా నిర్బంధించడం అనేది చట్టం నిర్దేశించిన విధానానికి విరుద్ధమని, వేగవంతంగా విచారణ జరగడం అనేది ఆ వ్యక్తి హక్కు అని సుప్రీంకోర్టు 1978 లోనే స్పష్టం చేసింది. కాని గత రెండేళ్లలోనే యుఏపిఏ చట్టం క్రింద 3,974 మందిని అరెస్టు చేయడం, సాధారణ బెయిల్‌ను కూడా అనుమతించకపోవడం, విచారణకు ముందే వ్యక్తులను ఉగ్రవాదులుగా తీర్మానించడం జరుగుతున్న తీరు బిజెపి ప్రభుత్వ ఉద్దేశాల గురించి అనేక అనుమానాలకు దారితీస్తున్నది. ఇటీవల జస్టిస్ పి.డి. దేశాయ్ స్మారకోపన్యాసంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ ప్రసంగిస్తూ 'రాజా నందకుమార్ జుడీషియల్ మర్డర్' (న్యాయశాస్త్రం ప్రకారం చేసిన హత్య) అనే కేసును ఉటంకించారు. 1775లో ఒక గవర్నర్ జనరల్ లంచం పుచ్చుకున్నాడని ఆరోపించినందుకు రాజా నందకుమార్‌పై బూటకపు కేసులు పెట్టడమే కాక, బ్రిటిష్ కోర్టులో విచారించి మరణ శిక్ష విధించారు. గవర్నర్ జనరల్ హేస్టింగ్స్‌ను విమర్శించినందుకు జరిగిన హత్య ఇది. తమ ప్రయోజనాలను కాపాడుకోవడమే బ్రిటిష్ ప్రభుత్వానికి ముఖ్యం గనుక మానవ హక్కుల గురించి కానీ, వ్యక్తి స్వేచ్ఛ గురించి కానీ దానికి పట్టలేదని జస్టిస్ ఎన్‌వి రమణ అన్నారు. ఈ ఉదంతాన్ని ఆయన ఎందుకు ఉటంకించారు? ఇవాళ కూడా ప్రభుత్వాలు తమ ప్రయోజనాలను కాపాడుకోవడమే ముఖ్యంగా భావించి రాజ్యాంగాన్ని రాజ్యాంగ విలువలను పాటించడం విస్మరిస్తున్న విషయాన్ని ఆయన పరోక్షంగా ప్రస్తావించారా అన్న అభిప్రాయానికి ఆస్కారం లేకపోలేదు. చట్టం ముందు అందరూ సమానులేనని, న్యాయం, చట్టాలు అందరికీ అందుబాటులో ఉండాలని, చట్టాల రూపకల్పన, మార్పులో ప్రజలకు భాగస్వామ్యం ఉండాలని, అన్నిటికన్నా ముఖ్యంగా బలమైన స్వతంత్రమైన న్యాయవ్యవస్థ ఉండాలని ఆయన నాలుగు ప్రధాన సూత్రాలను స్పష్టం చేశారు. నిజానికి రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఏడు దశాబ్దాల తర్వాత కూడా ఈ నాలుగు సూత్రాల గురించి ఒక ప్రధాన న్యాయమూర్తి మాట్లాడాల్సి రావడం విషాదకరం. ఆయన అలా మాట్లాడడానికి ఎన్నో కీలక సంఘటనలు ప్రేరేపించి ఉంటాయి. ఒక అన్యాయమైన చట్టానికీ, న్యాయమైన చట్టానికీ తేడా ఉన్నదని, న్యాయం, సమానత్వం అన్న విలువలను పుణికిపుచ్చుకోనిదేదీ చట్టం కాదని జస్టిస్ రమణ స్పష్టం చేశారు. మరి ఇప్పుడు అమలు అవుతున్న అన్యాయమైన చట్టాలు ఏమి కావాలి? హైకోర్టులోనూ, సుప్రీంకోర్టులోనూ అనేక సంవత్సరాలు న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వర్తించి, అనేక కీలక కేసుల్లో తీర్పు చెప్పిన జస్టిస్ ఆర్వీ రవీంద్రన్ తాజాగా న్యాయవ్యవస్థలో వైరుధ్యాల గురించి ఒక అద్భుతమైన పుస్తకం రాశారు. అనేక సంవత్సరాల అనుభవంతో ఆయన న్యాయవ్యవస్థ గురించి అనేక కీలక ప్రశ్నలు లేవనెత్తారు. సాధారణ లిటిగేషన్లలో ఒక న్యాయమూర్తి తటస్థ ప్రేక్షక పాత్ర వహించవచ్చు. కాని 'ఒక వైపు ధనికులు, శక్తిమంతులు, మరో వైపు పేదలు, అణగారిన వారు ఉన్నప్పుడు, ఒకవైపు బలమైన రాజ్యం, మరో వైపు సామాన్య మానవుడు ఉన్నప్పుడు, ఒక మహిళ, పిల్లలు, వృద్ధులు, వికలాంగులు ఎలాంటి వనరులు లేని స్థితిలో కోర్టు తలుపు తట్టినప్పుడు న్యాయమూర్తి ప్రతిస్పందన ఎలా ఉండాలి? ఒకవైపు తన హక్కులు ఏమిటో తెలియని అమాయక, నిరక్షరాస్యుడైన గిరిజనుడు మరో వైపు అన్నిటినీ కబళించాలనే తోడేళ్లు ఉన్నప్పుడు ఏమి చేయాలి? సామాజికంగా, ఆర్థికంగా అణగారిన వారి జీవితాలు అసమర్థ పాలన వల్ల విధ్వంసమవుతున్నప్పుడు అతడు కేవలం తన సీటులో కూర్చుని తటస్థ పాత్ర వహించాలా? ఎఫ్‌ఐఆర్ రికార్డింగ్ నుంచి ప్రతి దశలోనూ ధనికులు, అత్యంత శక్తిమంతులకు అనుకూలంగా సాక్ష్యాలను వక్రీకరిస్తున్నారని తెలిసినా మిన్నకుండిపోవాలా?' అని జస్టిస్ రవీంద్రన్ వేసిన ప్రశ్నలు ప్రస్తుత న్యాయవ్యవస్థ తీరుతెన్నులను స్పష్టం చేస్తున్నది. రావిశాస్త్రి ఆరుసారాకథల్లో చెప్పిన వాస్తవాలన్నీ నిజమేనని రవీంద్రన్ నిర్ధారించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. కేసులు అమ్ముడుపోయే సరుకులు కావు. అవి కేవలం గణాంక వివరాలు కూడా కావు. న్యాయవాదులకు జీవనోపాధి కల్పించేవి కానే కావు. కోర్టు ముందుకు వచ్చేవారిలో చాలా మంది అణగారిన, బలహీన వర్గాలకు చెందిన వారు కావచ్చు. ఒక నాగరిక మానవ పరిష్కారం కోసం, తమ న్యాయపోరాటంలో ఒక సమానమైన న్యాయంకోసం వారు చేస్తున్న ఆక్రందన న్యాయమూర్తి చెవులకు వినిపించాలి. ప్రతి న్యాయమూర్తి, న్యాయం, సత్యం అనే లక్ష్యం దిశగా ఒక క్రియాశీలక పోరాట యోధుడుగా పనిచేయాలి. బలహీనులు, అణగారిన వర్గాలకు, అవకాశాలు లేని వారికి సమాన అవకాశాలు కల్పించేలా చూడాలి. నిజాయితీతో కూడిన విచారణ, నిర్ణయాలు చేయడం అతడి లక్ష్యం కావాలి. అందుకోసం అతడు రాజ్యాంగ లక్ష్యాలు, రాజ్యాంగ విలువలకోసం పనిచేయాలి. సామాజిక బాధ్యత, ప్రాథమిక హక్కులు, ప్రజా ప్రయోజనాలు కాపాడడం అనేది రాజ్యాంగ చట్టాల అమలులో అత్యంత అవసరం అని జస్టిస్ రవీంద్రన్ చెప్పారు. యుఏపిఏలోని సెక్షన్ 43డి(5) అనేది న్యాయపరమైన హేతుబద్ధతకు విరుద్ధమని, దీనివల్ల అరెస్టయిన వ్యక్తికి బెయిల్ రావడం అనేది అసాధ్యమని స్టాన్ స్వామి బొంబాయి హైకోర్టులో వాదించారు. నిజానికి ఒక వ్యక్తిపై అలాంటి కేసు నిలబడుతుందా లేదా అన్నది న్యాయస్థానాలు తేల్చవలిసి ఉంటుంది. కాని అలా తేల్చడంలో పలు కోర్టులు విఫలమవుతున్నాయి. నిందితుడు నాలుగేళ్ల పాటు జైలులో ఉన్న తర్వాత, ఎప్పుడు విచారణ పూర్తవుతుందో తేలని పరిస్థితుల్లో యుఏపిఏ క్రింద బెయిల్ ఇవ్వడం సరైనదేనని జస్టిస్ ఎన్‌వి రమణ ఈ ఏడాది జనవరిలో ఒక కేసులో తీర్పు చెప్పారు. నిందితుల కథనం వినకుండానే దర్యాప్తును ఎన్‌ఐఏ కోర్టు సుదీర్ఘకాలం పొడిగించడాన్ని కర్ణాటక హైకోర్టు కూడా ప్రశ్నించి బెయిల్ మంజూరు చేసింది. అసలు ప్రతి నేరాన్ని ఉగ్రవాద నేరంగా తీర్మానించడం ఎంతవరకు సరైనదని ప్రశ్నిస్తూ ఢిల్లీ హైకోర్టు ముగ్గురు విద్యార్థి కార్యకర్తల్ని బెయిల్ పై విడుదల చేసింది. 'బెయిల్ అనేది హక్కు, జైలు అనేది మినహాయింపు కావాలి' అని సుప్రీంకోర్టు ఎప్పుడో చెప్పింది. దారుణమేమంటే న్యాయస్థానాలు ఎన్ని మేలుకొలుపు గీతాలు పాడుతున్నా, ప్రభుత్వాలు తమ అధికారాల్ని దుర్వినియోగం చేస్తూ రాజ్యాంగాన్ని కాల రాస్తున్నాయి. స్టాన్ స్వామి మరణమైనా ప్రభుత్వాల్లో మానవత్వాన్ని మరికొల్పితే బాగుంటుంది.

# సీజనల్ వ్యాధులని నివారిద్దాం!

వర్షా కాలంలో సాధారణంగా సీజనల్ వ్యాధులు వస్తుంటాయి. గత ఏడాది నుంచి ఈ వ్యాధులకు కరోనా తోడైంది. భారతదేశంలో కరోనా వైరస్ వ్యాప్తి కొంత తగ్గుముఖం పట్టింది. ప్రస్తుతం గాలి ద్వారా కూడా ఈ వైరస్ వ్యాపిస్తుందని అంటున్నారు. తొలకరి జల్లులు పడగానే అందరికీ ఆహ్లాదంగా ఉంటుంది. అయితే ఈ వర్షాల సీజనులోనే కొన్ని ప్రమాదకరమైన వ్యాధులు పొంచి ఉంటాయి. పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవటం, జలవనరులన్నీ కలుషితం అవటం వంటి కారణాల వలన దోమలు, క్రిమికీటకాలు, బాక్టీరియా, వైరస్ వంటి రకరకాల సూక్ష్మజీవులు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, టైఫాయిడ్, అతిసారం వంటి వ్యాధులు వ్యాప్తి చెందటానికి కారణం అవుతాయి. మలేరియా ఆడ అనాఫిలస్ దోమకాటు వల్ల ప్లాస్మోడియం అనే పరాన్నజీవి మనిషి రక్తంలోకి ప్రవేశించటం ద్వారా వస్తుంది. తీవ్రమైన జ్వరం, చలి వణుకు, వాంతులు, తీవ్రమైన తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. రాత్రుళ్లు ఎక్కువగా జ్వరం వస్తుంటే లేదా చెమటతో జ్వరం తగ్గి కొంత విరామంతో తరచుగా జ్వరం వస్తూ ఉంటే వెంటనే డాక్టరను సంప్రదించి రక్తపరీక్షలు చేయించుకోవటం మంచిది. ప్లాస్మోడియం వైవాక్స్ ద్వారా మలేరియాకు క్లోరోఫిన్ మందు, ప్లాస్మోడియం ఫాల్సిఫెరమ్ ద్వారా వచ్చే మలేరియాకు క్వినైన్ అనే మందును వాడాలి. డెంగ్యూ అనేది దోమకాటు ద్వారా వచ్చే మరో తీవ్రమైన జ్వరం. శరీరంలో ప్లేట్లెట్ల తగ్గటం, మనిషి నీరసంగా తయారు అవ్వటం, భరించలేనంత తలనొప్పి ఉండటం, తీవ్రమైన జ్వరం రావటం, నోరు తడి ఆరిపోవటం, కండరాలు కీళ్ళనొప్పులు ఉండటం, కంటిలోపల నొప్పి రావటం, తల తిరగటం, తీవ్రమైన నడుంనొప్పి, కొన్నిసార్లు వాంతి అవుతున్నట్లు అనిపించటం, మరికొన్ని సార్లు దోమకుడితే ఏర్పడే ఎర్రని చుక్కలు వంటవి శరీరం పై కనిపించటం, రక్తపోటు అతితక్కువ స్థాయికి పడిపోవటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. డెంగ్యూ చికిత్సకు వెంటనే వైద్యుడిని సంప్రదించి రక్తపరీక్ష ద్వారా వ్యాధిని నిర్ధారించుకొని తగిన చికిత్స పొందటం ఉత్తమమైన పద్ధతి. చికెన్ గున్యా కూడా దోమకాటు ద్వారానే వస్తుంది. ఇది సోకితే కాళ్ళు, చేతులు ముఖ్యంగా మోకాళ్ళ నొప్పులు వేధిస్తాయి. కొన్ని సందర్భాలలో కీళ్ళలో కూడా వాపు కనిపిస్తుంది. జ్వరం తగ్గినా ఈ కీళ్ళనొప్పులు కొన్ని వారాల వరకు ఉంటాయి. మెడ ప్రక్కన లేదా చెవులకు ప్రక్కన లేదా దవడ క్రింద వాపు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. ఇవే కాకుండా అపరిశుభ్రమైన ఆహారం, కలుషితమైన నీరు త్రాగటం వలన టైఫాయిడ్, అతిసారం, వాంతులు విరోచనాలు తదితర అనారోగ్య సమస్యలు ఈ కాలంలో వస్తుంటాయి. నివారణ మార్గాలు: పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత ద్వారా సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండవచ్చు. అతిసారం (డయేరియా) వచ్చినట్లయితే లవణాలతో నిండిన నీరు త్రాగాలి. విరేచనాలు వెంబడి రక్తం పడితే దానిని "డీసెంట్రీ" అంటారు. ఒకరికి రోజులో మూడు లేదా అంతకంటే ఎక్కువ సార్లు వదులుగా విరేచనాలు అవుతుంటే దానిని "అతిసారం" అంటారు. సాధ్యమైనంత వరకు తాజా ఆహారాన్ని తినటం, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవటం, దోమతెరలు ఉపయోగించటం, నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యుడిని సంప్రదించటం, యాంటీబయాటిక్ మందులను తక్కువుగా వాడటం, రక్తపరీక్ష ద్వారా వ్యాధి నిర్ధారణ జరిగిన తరువాతే వైద్యుని సలహాతో మందులు వాడటం, కాచి చల్లార్చిన నీరు త్రాగటం వంటి వాటి ద్వారా సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండవచ్చు. భౌతిక దూరం పాటించడం, వ్యాధి నిరోధకత పెంచే ఆహారం తీసుకోవడం, మాస్క్ ధరించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలి. కరోనా నియంత్రణకి వ్యాక్సిన్ తీసుకోవాలి. సొంత వైద్యం పనికిరాదు. తగు జాగ్రత్తలతో సీజనల్ వ్యాధులతో పాటు కరోనాని కూడా నియంత్రణ చేయవచ్చు.

**- ఎం.రాం ప్రదీప్**
**తిరువూరు, 9492712836**

# ఓటు బ్యాంకుల వంచనా శిల్పం

మనరాజకీయవేత్తలు చెలాయించే అధికారాలకు అవధులు లేవు. అయితే మన జీవితాలలో సువ్యవస్థిత మార్పులకు అవి ఏమైనా దోహదం చేస్తున్నాయా? చేయడం లేదన్నది ఎవరూ ఎవరికీ ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేని సమాధానం. మన సమాజంలో, దేనినైనా సరే తమ ప్రయోజనాలకు ఉపయోగించుకోగల సామర్థ్యం ఉన్న వ్యక్తులు రాజకీయవేత్తలే. పంచాయత్ నుంచి పార్లమెంటు వరకు వారిని ఎన్నుకునే ప్రజలకు శూన్య హస్తాలు, శుష్కవాగ్దానాలే దక్కుతున్నాయి! మన సమాజంలోని సకల సామాజికవర్గాలు, ముఖ్యంగా అణగారిన సమూహాల సంక్షేమం, అభ్యున్నతి విషయమై ఒక మహాదార్శనికుని ఆలోచనలనే తీసుకోండి. బాబాసాహెబ్ అంబేడ్కర్ గురించి నేను ప్రస్తావిస్తున్నాను. ఆయన ప్రతి ఆలోచనా సమానత్వం, వివేచన చుట్టే పరిభ్రమించింది. శతాబ్దాల వెనుకబాటుతనం నుంచి బడుగుప్రజలకు విముక్తి, ఎటువంటి మినహాయింపులు లేకుండా అందరికీ సమానావకాశాలు సమకూరడం ద్వారానే దేశం అభివృద్ధి చెంది సంపద్వంతమవుతుందని భారత రాజ్యాంగ నిర్మాత భావించారు. మరి ఆయన ఆలోచనలను మన రాజకీయవేత్తలు తమ స్వీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఎలా మార్చుకున్నారో చూడండి. సామాజికంగా అట్టడుగువర్గాల వారికి రిజర్వేషన్లు కల్పించాలని అంబేడ్కర్ నిర్దేశించారు. సమాజంలో తమకు ఎదురవుతున్న వివక్షను అధిగమించి ప్రతి ఒక్కరితో సమానంగా, హుందాతో సహజీవనం చేయగలిగేందుకు బలహీనవర్గాల వారికి రిజర్వేషన్లు అవసరమని ఆయన గట్టిగా విశ్వసించారు. విద్యావంతులై ఆర్థిక స్వావలంబన సాధించిన బడుగులు ఉన్నత వర్గాల వారితో కలిసి సమాజ సమష్టి సంక్షేమానికి తోడ్పడుతారని భావించారు. ఆత్మవిశ్వాసంతో జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలుగుతారని ఆయన ఆశించారు. సకల దురన్యాయాల నుంచి బయటపడి జాతి నిర్మాణంలో పాలు పంచుకుంటున్న 'కింది స్థాయి' వారిని ఉన్నతవర్గాల వారు తమ సహ, సమాన పౌరులుగా అంగీకరించి , గౌరవించడం మినహా గత్యంతరం లేని పరిస్థితులు విలసిల్లుతాయని ఆయన భావించారు. అయితే స్వతంత్ర భారతదేశంలో రాజకీయవేత్తలు మొదటి నుంచీ రిజర్వేషన్ల అంశాన్ని తమ స్వీయ కోణం నుంచే చూశారు. తమకు ఓటుబ్యాంకులను సృష్టించే విధంగా మాత్రమే రిజర్వేషన్లను అమలుపరిచేందుకు వారు శ్రద్ధ చూపారు. బడుగువర్గాల వారి జీవితాలలో నిజమైన అభ్యున్నతి జరిగితే తమకు ఓటుబ్యాంకులు లేకుండా పోతాయని వారు భయపడ్డారు. దళితులకు విద్యారంగంలో రిజర్వేషన్లు కల్పించారు. అయితే ఉత్కృష్ట బోధనాప్రమాణాలు, నవీన సదుపాయాలు గల పాఠశాలలను నెలకొల్పి అభివృద్ధిపరచడాన్ని అలక్ష్యం చేశారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే చదవడం అనేది దళితులకు అనివార్యమై పోయింది. ఈ పాఠశాలలను సరైన విధంగా నిర్వహించడంపై ఎవరూ శ్రద్ధ చూపలేదు. అయినా ప్రతిభావంతులైన అతి కొద్దిమంది మంది దళితబాలలు ప్రభుత్వ పాఠశాలల ద్వారానే ఉన్నతస్థితికి చేరుకోగలిగారు. అత్యధిక దళితబాలల జీవితాలలో మౌలికమార్పులకు ప్రభుత్వ పాఠశాలలతో దోహదం జరగలేదు. అయితేనేం రిజర్వేషన్ల పేరుతో దేశ జనాభాలో 15శాతం మందిని తమ ఓటుబ్యాంకుగా చేసుకోవడంలో రాజకీయవేత్తలు సఫలమయ్యారు. అగ్రకులాలు, సంపన్న కుటుంబాల బాలలు ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యాభ్యాసం చేయవలసిన అవసరం లేదు. ఆ పాఠశాలలోని వాస్తవ పరిస్థితుల గురించి తెలుసుకోవలసిన అవసరం వారికి లేదు. వారి కోసమే ప్రత్యేకంగా పబ్లిక్ స్కూల్స్, ఇంకా అటువంటి ప్రైవేట్ పాఠశాలలు ఎన్నో ఉన్నాయి. నేను విద్యాభ్యాసం చేసిన హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రతి తరగతిలోనూ ఒకటి రెండు సీట్లు బడుగువర్గాల వారికి రిజర్వ్ చేస్తారు. ఆ విద్యార్థులకు ఉచిత భోజన వసతులు కల్పిస్తారు. అయితే కాయకష్టమే జీవనాధారంగా గల తల్లిదండ్రులను చూస్తున్న ఆ పేద బాలలు తమ భావిజీవితాలను కూడా అదేరీతిలో ఊహించుకోవడం కద్దు. ఆ జీవనానికే వారు సిద్ధమవుతారు. విద్యావ్యాసంగాలు వారికి కొత్త. మరి ప్రభుత్వ ఉదారతతో పాఠశాలల్లో చేరిన ఆ బాలలు చదువుపై చూపవలసిన శ్రద్ధ చూపకపోవడం కద్దు. చాలామంది విద్యాభ్యాసాన్ని మధ్యలోనే ఆపి వేయడం కూడా ఒక సాధారణ పరిణామంగా మారింది. అటువంటి బాలలు విద్యాభ్యాసాన్ని కొనసాగించేలా చూడడం ప్రభుత్వ నైతికబాధ్యత. అవును, అది పాలకుల విధ్యుక్తధర్మం. అయితే అధికారంలో ఉన్న ప్రభుత్వంగానీ, రాజకీయవేత్తలు గానీ ఈ విషయమై ఎందుకు శ్రద్ధ చూపుతారు? ఆ అవసరం వారికి లేదు. బడుగువర్గాల వారికి రాజ్యంగం నిర్దేశించిన విధంగా రిజర్వేషన్లు కల్పించడం జరిగింది. ఆ విద్యావాతావరణంలో ఆ బాలలు పూర్తిగా నిమగ్నమయ్యేలా చేయడంపై వారు నిర్లిప్తంగా వ్యవహరిస్తారు. ఆ విద్యాసంస్థలను ఉన్నత ప్రమాణాలతో నడిపేందుకు వారు కించిత్ శ్రద్ధ కూడా చూపరు. ఫలితంగా బడి మధ్యలోనే మానివేసి కూలీపనులకు వెళ్ళే బాలల సంఖ్య గణనీయంగా ఉండడంలో ఆశ్చర్యమేముంది? వెనుకబడినకులాల వారికి కల్పించిన రిజర్వేషన్ల విషయాన్ని చూద్దాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీ జాబితాలో 92 కులాలు ఉండేవి. ఆ తరువాత వీటి సంఖ్యను క్రమంగా 138కి పెంచారు. జాబితాలోని తొలి 92 కులాల జీవనస్థితిగతుల విషయమై ఎలాంటి అధ్యయనాలు నిర్వహించలేదు. ఓట్ల సంఖ్యను పెంచేందుకు బీసీ జాబితాలోని కులాల సంఖ్యను పెంచుతూ పోయారు. ఇటువంటి చర్యలు మన రాజకీయవ్యవస్థ పరిమితులను తెలియజేస్తున్నాయి. ప్రతి దళిత కుటుంబానికీ మూడు ఎకరాల భూమిని పంపిణీ చేస్తామని ఉద్యమ కాలంలోనే కేసీఆర్ హామీ ఇచ్చారు. దళితుల జీవనస్థితిగతులను మెరుగుపరిచేందుకు వారికి భూవసతి కల్పించాలని బాబాసాహెబ్ అంబేడ్కర్ ఏనాడో సూచించారు. అది సత్సంకల్పంతో చేసిన సూచన. మరి నేటి రాజకీయ వేత్త తన ఓటు బ్యాంకులను పెంపొందించుకునేందుకే భూముల పంపిణీపై హామీ ఇస్తున్నాడు. అంటే బాబా సాహెబ్ సూచనను పాక్షికంగా మాత్రమే అమలుపరుస్తున్నాడు. అభివృద్ధి నిమిత్తమే భూ పంపిణీ జరగాలని అంబేడ్కర్ స్పష్టంగా చెప్పారు. ఆ సూచనను అమలుపరచడంలో చిత్తశుద్ధి ఉంటే ఒకేచోట 30మంది దళితులకు 100 ఎకరాలు సమష్టిగా సమకూర్చేందుకు శ్రద్ధ చూపాలి. సహకార సేద్యానికి అవసరమైన సదుపాయాలను కల్పించాలి. ఆ కుటుంబాలు ఆర్థికంగా నిల దొక్కుకునేవరకు అన్నివిధాల అండదండల నందించాలి. ఆర్థికభద్రత సమకూరి, స్వయంసమృద్ధి సాధించిన అనంతరం అందుకు దోహదం చేసిన భూములను విక్రయించే ఆలోచనను ఏ దళితుడూ చేయడు. భూమి పంపిణీ చేసి, దాని సాగుకు అవసరమైన సహాయాన్ని అందించనప్పుడు లబ్ధిదారులు వాటి విషయమై ఎంతోకాలం శ్రద్ధ చూపరు. అంతిమంగా భూమిని విక్రయించేందుకే నిర్ణయం తీసుకుంటారు. ఇందుకు రెండు కారణాలను పేర్కొనవచ్చు. తనకు ఇచ్చిన భూమిని సేద్య యోగ్యంగా చేసేందుకు అవసరమైన సాధనసంపత్తి లేకపోవడంబీ రెండు- ఆ భూమిని విక్రయించి సొమ్ము చేసుకుని ఇతరత్రా ప్రయోజనం పొందాలని భావించడం. ప్రభుత్వం ఇచ్చిన భూమిని అలా విక్రయించుకున్నందుకు లబ్ధిదారుడు పలు అభాండాలకు గురికావలసి వస్తుంది. అయితే రాజకీయవేత్తకు ఇవేమీ పట్టవు. ఎందుకంటే భూ పంపిణీతో అతని ప్రయోజనం నెరవేరింది. లబ్ధిదారులు తన శాశ్వత ఓటుబ్యాంకుగా మారుతారు. అతనికి కావలసింది అదే కదా. బడుగుల విముక్తికి తోడ్పడే నిర్మాణాత్మక చర్యలను ఉపేక్షించి ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత సాధికారత పథకాన్ని ప్రకటించారు. శాసనసభకు ఒక ఉపఎన్నిక జరగనున్న సందర్భంలో ఆయన ఈ పథకాన్ని ప్రకటించడం గమనార్హం. ఈ తరహా రాజకీయాలను వ్యతిరేకించని పక్షంలో డాక్టర్ అంబేడ్కర్ నొక్కిచెప్పిన 'ఓటుహక్కు' వివేచన శక్తి మరింతగా బలహీనపడుతుంది.

# వైయస్ షర్మిల పార్టీ ఆవిర్భావ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**మధిర నియోజకవర్గం నుండి 25 వాహనాల్లో నాలుగు వేల మంది తరలింపు**

మధిర, జులై 07, ప్రజాపాలన ప్రతినిధి:మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిల నూతనంగా ప్రారంభిస్తున్న పార్టీ ఆవిర్భావ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా సమన్వయ సమితి సభ్యులు దొంతమాల కిషోర్ కుమార్ (%ఎఎం%), శీలం వెంకట రెడ్డి కోరారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దొంతమాల కిషోర్ కుమార్ (%ఎఎం%) ఆధ్వర్యంలో మధిర నియోజకవర్గం నుండి సుమారు 25 వాహనాల్లో నాలుగు వేల మందితో హైదరాబాదుకు తరలి వెళ్తున్నట్లు తెలిపారు. ముందుగా స్థానిక అంబేద్కర్ సెంటర్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించి ఎర్రుపాలెం, మధిర, బోనకల్, చింతకాని, ముదిగొండ మండలాల్లో ర్యాలీ నిర్వహించి హైదరాబాదుకు చేరుకుంటామని తెలిపారు. వై ఎస్ షర్మిల తో నే నిజమైన బంగారు తెలంగాణ సాధ్యమని, వై ఎస్ ఆర్ టి పి కి ప్రజల్లో మంచి ఆదరణ ఉందని తెలిపారు. రానున్న రోజుల్లో టిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రత్యామ్నాయంగా ఒక బలమైన శక్తిగా షర్మిల పార్టీ ఎదుగుతుందని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో నాయకులు దొంతమాల మురహరి పాల్గొన్నారు.



## పేరుకే డబుల్ బెడ్ రూంల నిర్మాణాలు

**- అర్హులకు ఇంకా ఎందుకు కేటాయించడం లేదు**
**- బీజేవైఎం పట్టణ ఉపాధ్యక్షుడు బొడ్ల నరేష్**



మెట్ పల్లి, జూలై 07 (ప్రజాపాలన ప్రతినిధి): నిరుపేదల సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని బిజెవైఎం పట్టణ ఉపాధ్యక్షుడు బొడ్ల నరేష్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని గొప్పలు చెప్పుకుంటున్న టీఆర్ఎస్ ప్రభుత్వం మెట్ పల్లి పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయిన కానీ ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా అధికారుల అలసత్వం మూలంగా అర్హులైన నిరుపేదలకు సొంతింటి కల కలగానే మిగిలిపోతుందన్నారు. వెంటనే ప్రభుత్వం చొరవ చూపి అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు త్వరితగతిన చేపట్టాలని లేనియెడల ప్రభుత్వంపై పేదల పక్షాన పోరాడుతామని, బీజేవైఎం ఆధ్వర్యంలో అధికారులకు, ప్రజాప్రతినిధులకు గుణపాఠం చెబుతామన్నారు. బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని మెట్ పల్లి పట్టణ భారతీయ జనతా యువమోర్చా తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

## ఉర్దూ పాఠశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతి



మెట్ పల్లి, జూలై 07 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాలకు నూతన భవనం మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావుకు పట్టణానికి చెందిన టీఆరెస్ మైనార్టీ నాయకులు వినతి పత్రం అందించారు. భవనం శిథిలావస్థకు చేరుకుందని, నూతన భవనానికి నిధులు మంజూరు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, టిఆర్ఎస్ మైనారిటీ విభాగం పట్టణ అధ్యక్షుడు ఎండీ జావిద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ హాలిమ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెప్రగతి పనులు పరిశీలన - గ్రామాల్లో మొక్కలు పంపిణీ



సారంగాపూర్, జులై 07 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండలం పెంబట్ల పోచంపెట్ గ్రామాల్లో పల్లెప్రగతి పనుల్లో భాగంగా ఎంపీపీ కోల జమున ఎంపీడీఓ పుల్లయ్య అభివృద్ధి పనులను పరిశీలించి పర్యవేక్షించారు. గ్రామంలో ప్రతి ఇంటికి 6 మొక్కలను నాటే విధంగా మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం పల్లె ప్రకృతివనం వైకుంఠ ధామం కంపోస్ట్ షెడ్ అభివృద్ధి పనులును సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల్ స్పెషల్ ఆఫీసర్ బాలే శివాజీ రైతుబందు సమితి కన్వీనర్ కోల శ్రీనివాస్ ఏపీవో రాజేందర్ సర్పంచులు బొడ్డుపల్లి రాజన్న పల్లికొండ రమేష్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో మొక్కలు నాటిన అధికారులు...



బీరుపూర్, జులై 07 (ప్రజాపాలన ప్రతినిధి ): బీరుపూర్ మండలం రేకులపల్లి గ్రామంలో పల్లెప్రగతి కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ఎంఈఓ భీమయ్య సర్పంచ్ ఎలగందుల లక్ష్మిఅశోక్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్ ఎస్ఎంసి చైర్మన్ మానస ఉపసర్పంచ్ రమేష్ పంచాయతీ సెక్రెటరీ ఆరె రాణి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు





మధిర,జులై 07, ప్రజాపాలన ప్రతినిధి: మున్సిపాలిటీతెలంగాణ %ూజజ% అధ్యక్షులుగా ఎనుముల రేవంత్ రెడ్డిలి ప్రమాణస్వీకారం చేయటం తో మధిర మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మధిర పట్టణంలో పలు కూడళ్లలో బాణసంచా కాల్చి, ర్యాలీ నిర్వహించారు మరియు కాంగ్రెస్ పార్ట్ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ మాట్లాడుతూ. రాబోయే కాలం లో తెలంగాణ లో అధికారం లోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీ అని దానికి ముహూర్తం ఖరారు అయింది అని.. రేవంత్ రెడ్డి %జూఎఎ% అధ్యక్షుడు ప్రమాణ స్వీకారం చేయటం తో అధికార పార్టీ వాళ్లకు ముచ్చెమటలు పడుతున్నాయి అని..అన్నారుఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంసెట్టి కిషోర్, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మిరియాల రమణ గుప్తా, మధిర మున్సిపల్ కౌన్సిలర్లు మునుగోటి వెంకటేశ్వరరావు,కోన ధనికుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమాటి నవీన్ కుమార్, మండల యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అద్దంకి రవి కుమార్,మాజీ సర్పంచులు కర్నాటి రామారావ,బొమ్మకంటి హరిబాబు, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జహంగీర్,మండల మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అయేషా కమాల్... ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి,జింకల కోటేశ్వరరావు,సూర్యదేవర కోటేశ్వరరావు, ఆవుల కిరణ్,ఆదురి శ్రీను మొదలుగువారు పాల్గొన్నారు...

## అనవసరపు విమర్శలు మానుకోవాలి:మెట్ పల్లి బీజేపీ నాయకులు



మెట్ పల్లి, జూలై 07 (ప్రజాపాలన ప్రతినిధి): బిజెపి ఎంపీలను విమర్శించే స్థాయి టిఆర్ఎస్ నాయకులకు లేదని, అనవసరమైన విమర్శలు మానుకోవాలని జగిత్యాల జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్, ఎంపీ అర్వింద్ ధర్మపురిలను విమర్శించే స్థాయి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం నిధులతో నిర్మించిన, నిర్మించనున్న పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయడానికి వచ్చిన మంత్రి అదే కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. దమ్ముంటే గ్రామ పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే నిధులపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశారు. ఇంకోసారి బీజేపీ ఎంపీలపై కేంద్ర ప్రభుత్వంపై అవగాహన లేమి మాటలతో విమర్శిస్తే పరిమాణాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. రుణమాఫీపై మంత్రిని సాధారణ రైతు ప్రశ్నిస్తే బీజేపీ కార్యకర్త అని సభ నుంచి గెంటి వేయించడం దొర అహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. వెంటనే మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్, నిజామాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ మారంపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి తోట ప్రసాద్, ఉపాధ్యక్షులు మద్దెల లావణ్య , బండారి రమేష్ , మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు పుల్ల సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవానికి తరలివెళ్లిన మెట్ పల్లి కాంగ్రెస్ నాయకులు



మెట్ పల్లి, జూలై 07 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చీఫ్ గా మల్కాజిగిరి ఎంపీ రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యేందుకు మెట్ పల్లి నుంచి కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ తరలివెళ్లారు. కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి పట్టణాధ్యక్షుడు మహ్మద్ ఖుతుబొద్దిన్ పాషా ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల ద్వారా నినాదాలు చేసుకుంటూ తరలివెళ్లారు. హైదరాబాద్ కు తరలి వెళ్లిన వారిలో మాజీ సర్పంచ్ కొమిరెడ్డి లింగారెడ్డి, నాయకులు అవేజ్, హరీష్, అరుణ్ తదితరులు ఉన్నారు.

## జెసిబితో చెత్తాచెదారం తొలగిస్తున్న కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్



మేడిపల్లి, జులై7 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పట్టణ ప్రగతి, హరితహారం కార్యక్రమంలో భాగంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ చెంగిచెర్లలో స్థానిక కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ మున్సిపల్ సిబ్బందితో కలిసి జెసిబితో ఖాళీ స్థలాలలో చెత్త చెదారంతో పాటు పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ మాట్లాడుతూ పట్టణ ప్రగతిలో పచ్చదనం పరిశుభ్రతే ధ్యేయ్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. డివిజన్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, డివిజన్ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఆయన తెలిపారు.

## మున్సిపల్ అధికారులకు ఘన సన్మానం



మెట్ పల్లి, జూలై 07 (ప్రజాపాలన ప్రతినిధి): మున్సిపల్ అధికారులను బుధవారం పట్టణంలోని నాలుగో వార్డు కౌన్సిలర్ అంగడి పురుషోత్తం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా వార్డులో పరిశుభ్రంగా ఉంచడానికి నిరంతరం కృషి చేస్తున్న సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఏఈ అరుణ్ కుమార్, మున్సిపల్ టెక్నికల్ ఆఫీసర్ దుస్స నరేశ్, సానిటేషన్ ఇన్స్పెక్టర్ అక్షయ్, జవాన్లు ముజీబ్, ధర్మేంధర్, ఆర్పీలు జ్యోతి, లహరి, సుజాత, సిబ్బంది కనకయ్యలను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రణవేని సుజాత సత్యనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్లు బంగారు కాళ్ళ కిశోర్, కోఆప్షన్ సభ్యులు పన్నాల మాధవరెడ్డి, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ పార్టీ 27 వ సంవత్సరం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



బాలాపూర్: (ప్రతినిధి) ప్రజా పాలన న్యూస్ : ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బుధవారం నాడు పలువురు నాయకులు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం గా కలిసి బాలాపూర్ చౌరస్తా యందు ఎం.ఆర్పి.ఎస్ జెండా ను ఆవిష్కరించారు. అదేవిధంగా అభినవ అంబేద్కర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం పలువురు నేతలు మాట్లాడుతూ..... ఎమ్. ఆర్ పి ఎస్ ఏర్పడి 27 సంవత్సరాలైనందినీ, మందకృష్ణ మాదిగ... మాదిగల గురించి ఎల్లవేళల తపన పడుతూ అందరిని ఒకతాటిపై నిలబెట్టడానికి అనేక విధాలుగా కృషి చేస్తున్నారని, మన అధినేత మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు సుమారు 80 శాతం ఉన్న మాదిగలు ఇప్పటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నారని ఆయన ఆవేదనతో పలువురు నేతలు వ్యక్తపరిచారు. ఇప్పుడైనా అందరూ ఏకమై ముందుకు సాగాలని పలువురు నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బోర్ర రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆది లా అమ్రిష్ చాగంటి పుల్లయ్య, బాలాపూర్ మండల అధ్యక్షులు పుట్ట రాము, ఉపాధ్యక్షుడు ముచ్చర్ల ఆనంద్, సిహెచ్ చిన్న ,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి పగడాల వెంకటేష్, దాసరి మహేందర్ ,మస్కురి సుధాకర్, కొమ్మ మహేష్, జై సంజీవ, వంక ఉపేందర్, జిల్లా సీనియర్ నాయకురాలు జె. ఇంద్ర, మహేశ్వర్ నియోజకవర్గ అధ్యక్షురాలు శోభారాణి, హెూలీయ దాసరి సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొల్లు రఘు, ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్లో శిథిలావస్థలో ఉన్న భవనాలు కూల్చివేత



మేడిపల్లి, జులై7 (ప్రజాపాలన ప్రతినిధి) :బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ అధికారులతో కలిసి మేయర్ సామల బుచ్చిరెడ్డి 27వ డివిజన్లో శిథిలావస్థలో ఉన్న పాత భవనాలను జెసిబి సహాయంతో కూల్చివేశారు. వర్షాకాలంలో గానీ మరే ఇతర కారణంగా గానీ శిథిలావస్థలో ఉన్న పాత భవనాలు కూలి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తగా కూల్చి వేస్తున్నామని మేయర్ సామల బుచ్చిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిఒ అలిపాశ, డి ఈ కుర్మయ్య, మేనేజర్ సురేష్ రెడ్డి , ఆర్ ఐ వెంకటేష్ మరియు 27వ డివిజన్ యువనాయకులు శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు.

## ఉద్యోగ నియామక ప్రక్రియను ప్రారంభించిన మలబార్ గోల్డ్



అమీర్ పేట్ జోన్(ప్రజాపాలన ప్రతినిధి) :ప్రముఖ ఆభరణాల రిటైల్ వ్యాపార సంస్థ మలబార్ గోల్డ్ %థ% డైమండ్ తమ వ్యాపార కార్యకలాపాల నిర్వహణ కోసం 5000 పైగా ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నట్లువ ాలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చైర్మన్ ఎంపీ అహ్మద్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ మేరకు సోమాజిగూడ స్టోర్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో స్టోర్ హెడ్ షెరీజ్ మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం లో దేశ వ్యాప్తంగా మాలబార్ గోల్డ్ బ్రాండ్స్, రిటైల్ ఉనికిని మరింత బలోపేతం చేసేందుకు ఈ నియమకాలు ఉపయోగ పడుతాయని అన్నారు.కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తి తో దేశ ఆర్థిక వ్యవస్థ అతలాకు తలమై నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందని అన్నారు. ఈ నేపథ్యంలో మలబార్ గోల్డ్ ఉద్యోగ నియామక ప్రక్రియ నిరుద్యోగులకు ఒక గొప్ప అవకాశంగా భావిస్తున్నామని తెలిపారు. ప్రతిభావంతులు, నైపుణ్యం గల వ్యక్తులు మలబార్ గోల్డ్ లో భాగస్వామ్యం కావాలని అని కోరారు.

## ముమ్మరంగా పట్టణ ప్రగతి, హరితహారం



బాలాపూర్: (ప్రతినిధి) ప్రజాపాలన న్యూస్ : కాలనిలలో పలు సమస్యలు అడిగి తెలుసుకొని త్వరలో పరిష్కారం అవుతాయని కార్పొరేషన్ మేయర్ పేర్కొన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగు రామ్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ ప్రగతి, హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్నికి ముఖ్యఅతిథిగా కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొని, స్థానిక కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి తో కలిసి మొక్కలు నాటారు. అనంతరం పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా కాలనీల అధ్యక్షుల ద్వారా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ సమస్యలకు అతి త్వరలో పరిష్కారం అవుతాయని హామీ ఇచ్చారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత డివిజన్ కార్పొరేటర్ తో పాటు స్థానికులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, శానిటేషన్ సిబ్బంది, నగర దీపికలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ రోజు రిలే నిరాహార దీక్ష లను ప్రారంభించిన మధిర మెజిస్ట్రేట్ కోర్టు లాయర్లు

మధిర జులై 07, ప్రజాపాలన ప్రతినిధి: మున్సిపాలిటీమధిర ప్రభుత్వ ఆసుపత్రి లో డాక్టర్లను సిబ్బందిని నియమించాలని అఖిల పక్ష రాజకీయ పార్టీలు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరన్ని ప్రారంభించిన లాయర్లు నంబూరి జనార్ధన్ రావు, వాసంశెట్టి కోటేశ్వరరావులు. ఈరోజు దీక్షా శిబిరంలో సిపిఐ నుండి సిలివేరు శ్రీను, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నుండి ఆవుల కార్తీక్ పారా నారాయణ, టీడీపీ నుండి బోనాల ప్రసాద్ లు కూర్చున్నారు. ఈసందర్భంగా దీక్షా శిబిరన్ని ఉద్దేశించి వాసంశెట్టి కోటేశ్వరరావు, నంబూరి జనార్ధన్ లు మాట్లాడుతూ గత పదిరోజులుగా మధిర నడిబొడ్డున మధిర ఆసుపత్రి లో డాక్టర్ లను సిబ్బందిని నియమించాలని రిలే నిరాహారా దీక్ష లు చేస్తున్నా జిల్లా అధికారులు పట్టించుకోకపోవడం దారుణం అని అన్నారు. ఈ ప్రాంత ప్రజల ఓట్లు వేసి గెలిపించిన ప్రజాప్రతినిధులు కూడా పట్టించుకోక పోవడం చూస్తుంటే పేద మధ్యతరగతి ప్రజలకు అవసరమైన ఆరోగ్యం విషయం లో వీళ్ళ చిత్త శుద్ధి కనబడుతుంది. ప్రారంబోత్సవాల మీద ఉన్న శ్రద్ద ప్రజల ఆరోగ్యం విషయం పట్ల చూపకపోవడం దారుణం అని అన్నారు. డాక్టర్ లను సిబ్బందిని తక్షణవే నియామించా లని డిమాండ్ చేసారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు కలిగే వరకు డాక్టర్ లు వచ్చేవరకు మీకు మధిర బార్ లోని న్యాయవాదులు అండగా ఉంటారని మీ దీక్షలు విజయవంతం కావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో లాయర్లు గోపాల్, పల్లపోతు కృష్ణారావు, వెంకట్రావు పాల్గొన్నారు. సిపిఐ పట్టణ, మండల



కార్యదర్శులు బెజవాడ రవిబాబు, ఊట్ల కొండలరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, 15 వార్డు కౌన్సిలర్ కోనా ధని కుమార్, సైదెల్లిపురం సర్పంచ్ చిట్టిబాబు, టీడీపీ నుండి మల్లికార్జునరావు, సిపిఐ మండల సహాయకార్యదర్శి చావా మురళి, అన్నవరపు సత్యనారాయణ, రామానుజం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నవీన్ రెడ్డి, కర్ణాటి రామారావు, ఆదిమూలం మొదలగువారు పాల్గొన్నారు.



## దేశినేనిపాలెం గ్రామంలో పల్లె ప్రగతి పనుల తనిఖీ

మధిర మండలం దేశినేనిపాలెం గ్రామంలో జరుగుతున్నటువంటి పల్లె ప్రగతి పనులను మధిర ఎంపీపీ మొండెం లలిత గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పల్లె ప్రగతి పనులు ఏ విధంగా జరుగుతున్నది సర్పంచ్ మరియు సెక్రటరీలను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా సైడ్ డ్రైనేజీ లను పరిశీలించి కాలువలను త్వరగా శుభ్రం చేయాలని సూచించారు, రోడ్లకు ఇరువైపులా ఉన్న కంచెను, గడ్డిని తొలగించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మొక్కలను అధికంగా నాటి వాటిని పర్యవేక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా%బాజ% అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో లో గ్రామ సర్పంచ్ ఆవుల ఝాన్సీకిరణ్ సెక్రెటరీ శ్రీ విద్యా, పంచాయతీ సిబ్బంది మరియు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## గుర్తు తెలియని మృతదేహానికి అంత్యక్రియలు

పటాన్చేరు, జులై 07, ప్రజాపాలన ప్రతినిధి: పట్టణంలో అమరవీరులస్తూపం దగ్గర గత నాలుగు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తి సుమారు 25సం నుంచి 30సం వయస్సు శవం ఉందని స్థానికుల ద్వారా పోలీసులకు సమాచారం అందిందని. వ్యక్తి వివరాల కోసం విచారణ జరపగా ఎటువంటి వివరాలు అందలేదు. గుర్తు తెలియని శవాన్ని అంత్యక్రియలు జరపడం కోసం యండిఆర్ ఫౌండేషన్ ను సంప్రదించగా సామాజిక సేవలో భాగంగా మా బాధ్యతగా భావించి టిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ దేవేందర్ రాజు సహకారంతో అంత్యక్రియలు నిర్వహించామన్నారు


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో, ప్రకటనలు స్వీకరించేందుకు, ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్. ఆంజనేయులు | పరిగి | 966410714 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓవి. దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె. రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి. శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి. సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి. ఎన్. శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్. రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్. చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె. సత్యం | పటాన్‌చెరు | 9866500289 |


## పచ్చదనంతో పీర్జాదిగూడ కార్పొరేషన్ శోభిల్లాలి: మేయర్ జక్క వెంకటట్ రెడ్డి



పచ్చదనం పరిశుభ్రతతో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ శోభిల్లేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పట్టణ ప్రగతి హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నామని నగర మేయర్ జక్క వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ కార్పొరేటర్ బండారు మంజుల రవీందర్ ఆధ్వర్యంలో విహారిక కాలనీలో ఏర్పాటు చేసిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కమిషనర్ శ్రీనివాస్ పాల్గొని సమస్యలపై చర్చించారు. డివిజన్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, అన్ని విధాలుగా డివిజన్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని మేయర్ వెంకట్ రెడ్డి తెలిపారు. అనంతరం కాలనీ వాసులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిఈ శ్రీనివాస్, ఏఈ వినీల్ కుమార్, నాయకులు బండారు రవీందర్, సుమిత్, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డి గూడెంలో పల్లె ప్రగతి, హరితహారం



గుమ్మడిదల మండలంలోని నాగిరెడ్డి గూడెం గ్రామంలో 4వ విడత పల్లె ప్రగతి, 7వ విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ గడ్డం హన్మంతరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జడ్పీటీసీ కుమార్ గౌడ్ తో కలసి మొక్కలు నాటారు. అనంతరం గ్రామంలోని పల్లె పకృతివనం ను నర్సరీ, డంపింగ్ యార్డ్, వైకుంఠ ధామం, దళిత వాడలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, మండల్ స్పెషల్ ఆఫీసర్ టి. ప్రసాద్, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంపీఓ దయాకర్ రావు, విలేజ్ స్పెషల్ ఆఫీసర్ సురేందర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ ఎండి జహంగీర్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 2వ డివిజన్ లో ఏడు లక్షల వ్యయంతో డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేసిన..... మేయర్



బాలాపూర్: (ప్రతినిధి) ప్రజాపాలన న్యూస్ :పలు కాలనీవాసుల సమస్యలను తెలుసుకొని త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కార్పొరేషన్ మేయర్. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 22వ డివిజన్ కార్పొరేటర్ లిక్కి మమత కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పట్టణ ప్రగతి, హరితహారం తో పాటు 7 లక్షల వ్యయంతో జి ఎన్.ఆర్ కాలనిలో డ్రైనేజ్ పైప్ లైన్ కు కార్పొరేషన్ అధికారులు తో కలిసి కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి బుధవారం నాడు శంకుస్థాపన చేశారు. డ్రైనేజ్ పైప్ లైన్ త్వరగా ఏస్తున్న సందర్భంగా స్థానిక కార్పొరేటర్, పలువురు కాలనీ వాసులతో కలిసి ముఖ్య అతిథులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...... కార్పొరేషన్ డెవలప్మెంట్ కావటానికి ప్రతి డివిజన్ కాలనీ వాసులు అందరూ సహకరించాలని కోరారు. దశల వారీగా వివిధ కాలనీల సమస్యలు త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పట్టణ ప్రగతి లో భాగంగా హరితహారాని పలు కాలనీల్లో పచ్చదనంగా చూడాలని అందుకు కాలనీలో ఉన్న అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ప్రజలు అందరూ సహకరించాలని ఆమె అన్నారు. స్థానిక కార్పొరేటర్ ప్రతి కాలనీ వాసులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల, పరిష్కారం చేస్తున్నానని చెప్పారు. ఇంటింటికి ఆరు మొక్కలు చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమం శివనారాయణ పురం కాలనీ వాసులు, స్థాయి టౌన్ షిప్ కాలనీవాసులు, సాయి ప్రభు హోమ్స్ , జి ఎన్ ఆర్ కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు, జులై 07, ప్రజాపాలన ప్రతినిధి:పటాన్చెరు మండలం ముత్తంగి గ్రామ పరిధిలోని సాయి ప్రియా కాలనీలో బుధవారం ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హాజరయ్యారు, ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు భక్తి భావం పెంపొందించుకోవాలని అన్నారు. అనంతరం భానురు గ్రామ పరిధిలో ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో అమీన్పూర్ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకట్ రెడ్డి, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ అంజయ్య, గోపాల్, లక్ష్మణ్, ఆలయ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అఘాయిత్యాలకు అంతం లేదా?:నీలం పద్మ

ఆలేరు జులై 6 ప్రజాపాలన ప్రతినిధి: ఇంకా ఎన్నాల్లు ఈ పసి మొగ్గల నులిపివేత?? ప్రతి నిత్యం చిన్నారులపై, మహిళలపై ఏదో ఒక ఆకృత్యం, దుర్ఘటన జరగని చోటులేదు. ఆకతాయిల ఆగడాలు రోజు రోజుకు మితిమీరి పోతున్నాయి. వీరి ఆగడాలను, ఆటలను కట్టించడానికి నిర్భయ, దిశ... లాంటి ఎన్ని చట్టాలు తెచ్చిన అవి సక్రమంగా అమలు కావడం లేదు. చట్టాలు మాకు చుట్టాలనే రీతిగా రోజు రోజుకు ఆకతాయిలు పెట్రేగి పోతున్నారు. పక్కరాష్ట్రంలో బ్లేడ్ గ్యాంగ్ అరాచకాలు మరవక ముందే మొన్న అడ్డగూడురులో మహిళ లాకప్ డెత్ నిన్న మేడ్చల్ ప్రగతినగర్ లో అంజలి అనే చిన్నారిని గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెల్లారు. అమ్మాయిని కిడ్నాప్ చేసి ఆపై అఘాయిత్యానికి పాలుపడినట్టు తెలుస్తున్నది. చిన్నారి ఒంటిపై అనేక గాయాలు చేసి ఆ పరిసర ప్రాంతంలో వదిలి వెల్లడం జరిగింది. ఆ కన్న తల్లి చిన్నారి పరిస్థితిని చూసి గుండెలు బాదుకుంటుంది. ఇలాంటి తల్లుల కన్నీరు మున్నీరై పారుతుతుంటే ప్రతి హృదయం ద్రవించిపోతుంది. టిపిసిసి మెంబర్, యాదాద్రి-భువనగిరి జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ మేడ్చల్ లో జరిగిన చిన్నారి సంఘటనపై మండిపడ్డారు. రాష్ట్రంలో నిర్భయ, దిశ లాంటి ఎన్ని చట్టాలు తీసుకొచ్చినా ఇప్పటికీ మార్పు రాలేదన్నారు. ఇలాంటి అఘాయిత్యాలు, సంఘటనలు దేశంలో నిత్యం ఎన్నో జరుగుతున్నాయనే విషయాన్ని మొన్ననే సిటీ పోలీస్ కమీషనర్ ను కలసి వివరించడం జరిగిందన్నారు. ఇలాంటి అఘాయిత్యాలకు పాలుపడిన దోషులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.

## జెసిబితో పిచ్చి మొక్కలు తొలగిస్తున్న డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్



వేడిపల్లి, జూలై 7 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ చెంగిచెర్ల సాయి నగర్ కాలనీ మరియు మాత అరవింద కాలనీల్లో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్ మున్సిపల్ సిబ్బందితో కలిసి రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్త చెదారంతో పాటు పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ డివిజన్ ప్రజల సహకారంతో డివిజన్ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ పచ్చదనంతో కళకళలాడాలి

**కార్పొరేటర్ మహేశ్వరి కృపసాగర్**




మేడిపల్లి, జులై7 (ప్రజాపాలన ప్రతినిధి) :డివిజన్లోని అన్ని కాలనీలు పచ్చదనంతో కళకళలాడాలని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 22వ డివిజన్ కార్పొరేటర్ దొంతర బోయిన మహేశ్వరి కృపసాగర్ ముదిరాజ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా డివిజన్ కమిటీ సభ్యులు, మున్సిపల్ సిబ్బందితో కలిసి కార్పొరేటర్ మహేశ్వరి కృపసాగర్ ముదిరాజ్ డివిజన్లోని వాడవాడలా మొక్కల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని సూచించారు. స్వచ్ఛమైన గాలి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు దొంతరబోయిన కృపసాగర్ ముదిరాజ్, కమిటీ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బౌద్ధం - సోషలిజం

# సోషలిజం అంటే ఏమిటి?



- బి ఎస్ రాములు

సెల్: 8331966987

విక్రమశిల విశ్వవిద్యాలయం:

పాల రాజవంశానికి చెందిన ధర్మపాల (783-820) విక్రమశిల విశ్వవిద్యాలయాన్ని 8వ శతాబ్దంలో స్థాపించారు. విక్రమశిల విశ్వవిద్యాలయం చరిత్ర ప్రసిద్ధికెక్కిన విశ్వవిద్యాలయం. ఇది క్రీ.శ. 1193లో మహమ్మద్ భక్తియార్ ఖిల్జీ దండయాత్రకు గురైంది. తమ రాజు కన్నా ఇక్కడి విద్యావేత్తలు మహాజ్ఞానులు అని తెలుసుకొని, తమ రాజుకన్నా విజ్ఞానవంతుడు ఎవరూ ఉండకూడదు అని భక్తియార్ ఖిల్జీ చేత వేలాదిమంది విద్యార్థులు, అధ్యాపకులు హత్య చేయబడ్డారు. తలలు నరికివేయ బడ్డాయి. సుమారు 90 లక్షల పుస్తకాల రాతప్రతులు, తోలు, రాగి, కంచు, తాళపత్ర గ్రంథాలు అగ్నికి ఆహుతి చేయబడ్డాయి. అవి మూడు నెలలపాటు మండుతూనే ఉన్నాయి. చరిత్రలో ఇదొక పెద్ద విషాద గాథ. జ్ఞాన సంచయం బూడిదైపోయింది. చైనా యాత్రికులు విద్యార్థులుగా, అధ్యాపకులుగా పని చేసి, చైనాకు తీసుకువెళ్ళిన గ్రంథాలు కొన్ని మిగిలిపోయాయి.

మహిళలను గౌరవించిన బౌద్ధం:

బుద్ధుని తల్లి గౌతమి. మహిళలను ఎందుకు చేర్చుకోకూడదు అని ప్రశ్నించడంతో మహిళలను కూడా బౌద్ధ సంఘంలో చేర్చుకోవడం జరిగింది. వాల్టేర్ రూబెన్ జర్మనీలో రాసిన 'భారతదేశంలో బానిసలు' అనే పుస్తకంలో క్రీస్తు పూర్వం నాటి భారతదేశ బానిసల గురించి కొన్ని ఆధారాలతో వివరించాడు. నేటికీ కొనసాగుతున్న వెట్టిచాకిరి, బానిసత్వం మనకు తెలుసు.

ఆ కాలంలో బానిసలను కూడా విముక్తమై వస్తే, బౌద్ధ ఆరామాలు, బౌద్ధ సంఘాల్లో చేర్చుకోవాలి అనే మాట విప్లవాత్మకమైనది. బౌద్ధ దీక్ష తీసుకున్న తర్వాత అందరూ సమానమే.

బుద్ధుడు పురుషాధిపత్య వర్ణ, కుల వ్యవస్థల హెచ్చుతగ్గులను నిరాకరించి, అందరూ సమానమేనని ఆచరించాడు. శూద్ర కులాలుగా అప్పుడప్పుడే చూడబడుతున్న మంగలి కులం నుండి ఉపాళి అలాగే ఆనందుడు ప్రధాన శిష్యులుగా గుర్తింపు పొందారు. బాధాసర్ప దష్టులను వేట, దోపిడీ దొంగతనం, వ్యభిచారం వృత్తులుగా గలవారిని చేర్చుకొని వారికి మార్గదర్శనం చేశారు. అలా అంగులీమాలుడు, ఆమ్రపాలి బుద్ధుని సుప్రసిద్ధ శిష్యులయ్యారు. బుద్ధుని ప్రశస్తి నేపాల్, బిహార్ సరిహద్దులనుండి నేటి ఆదిలాబాద్ జిల్లాలోని ఖానాపూర్ దాకా తెలియవచ్చింది. ఖానాపూర్ గోదావరి సమీపంలోని సప్త గోదావరి ద్వీపం నుంచి బావరి బయలుదేరి బుద్ధున్ని కలిసి తిరిగి స్వస్థలం చేరుకున్నాడు.

బౌద్ధ విశ్వవిద్యాలయాలనుండి ఎదిగిన శాస్త్రాలు, శాస్త్రవేత్తలు:

ఆర్యభట్ట, కనాదుడు, కపిలుడు, అశ్వఘోషుడు, ధర్మకీర్తి, ధిఙ్ఞాగుడు, చరకుడు వంటి ఎందరో విజ్ఞాన శాస్త్రవేత్తలు బౌద్ధ విశ్వవిద్యాలయాల్లో విద్యనభ్యసించి ఆచార్యులుగా ఎదిగి పరిశోధనలు చేసినవారే. ఇలా బౌద్ధ సోషలిజంలో విస్తరించిన శాస్త్రాలు, కళలు, సిద్ధాంతాలు, ఆవిష్కరణలు మహోన్నతమైనవి. 10-15 యేళ్ళ వయస్సుల నుండి విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులు చదువుకునేవారు. విశ్వవిద్యాలయాల్లోని అధ్యాపకులు, విద్యార్థులు నివాసాలు, భోజనాలు కొనసాగుతుండేవి. అలా విద్యాసంస్థల్లోను, ఆరామాల్లోను, సోషలిస్టు వ్యవస్థ, శతాబ్దాలుగా కొనసాగుతూ వచ్చింది. రాజులకు ఇది ధర్మ కర్తృత్వ సిద్ధాంతాన్ని నేర్పింది. శాంతియుత పరివర్తన, శాంతియుత సహజీవనం, పరోపకారం, మానవీయ విలువలు అనేవి బౌద్ధం యొక్క గొప్ప సిద్ధాంతాలు. ఆనాటికే దొంగతనం చేయరాదు. వ్యభిచారం చేయరాదు. అబద్ధం ఆడరాదు వంటి నైతిక విలువలను సమాజానికి నేర్పిన సోషలిజం బుద్ధిస్టు సోషలిజం. బౌద్ధాన్ని ఒక మతంగా కాకుండా, ఒక ధమ్మంగా, ఒక జీవన విధానంగా, జీవన సంస్కృతిగా చూసినప్పుడు బౌద్ధ భిక్షు సమాజాలు సంసారిక జీవితంలో జీవించే బౌద్ధ శ్రమణకులు, వారి వ్యక్తిత్వాలు పరోపకారంతో శాంతియుత సహజీవనంతో కొనసాగుతూ వచ్చాయి. ఏ రాజ్యానికైనా, ఏ సమాజానికైనా, ఏ వ్యవస్థకైనా శాంతియుత సహజీవనం, సామాజిక న్యాయం ద్వారా, సామాజిక మార్పు అంతిమ లక్ష్యం, అంతిమ గమ్యం.

బుద్ధుని పూర్వం సోషలిస్టు భావనలు:

బుద్ధుని పూర్వం సోషలిజం మూలాలు చార్వాక తదితర దర్శనాల్లో, ఉపనిషత్తుల్లో చూడవచ్చు. అనేక ఉపనిషత్తులు, నాస్తిక హేతువాదాలను ముందుకు తెచ్చాయి. సాంఖ్యం, న్యాయ దర్శనాలు, పూర్వమీమాంస, ఉత్తర మీమాంస, షడ్దర్శనాలు, నాస్తిక, హేతువాద సోషలిస్టు భావాలను తమ స్వభావంలో కలిగి ఉన్నాయి. సింధు నాగరికత కాలం నుండి క్రీ.పూ. 300 సంవత్సరాల నుండి సోషలిస్టు భావాలు, సోషలిస్టు వ్యవస్థలు తొలినాటి కమ్యూన్ వ్యవస్థలు కొనసాగుతూ వచ్చాయి. పురావస్తు అవశేషాల ద్వారా పునర్నిర్మాణం చేస్తున్న చరిత్రలో ఇవి గమనించవచ్చు.

సింధు, హరప్ప నాగరికతలలో జనజీవనం:

అలా సింధు నాగరికత, హరప్ప, మొహెంజొదారో నాగరికతల నుండి విలిసిల్లుతూ వచ్చిన సోషలిస్టు కమ్యూన్ వ్యవస్థలు స్థిర వ్యవసాయం, స్థిర జీవనం, వైదిక ఆర్యుల దండయాత్రలతో, వలసలతో, వరదలతో దెబ్బతిన్నాయి. వైదిక ఆర్యులు సంచార పశుపోషణకు ప్రాధాన్యతనిచ్చారు. ఆలస్యంగా వ్యవసాయం నేర్చుకున్నారు. వారిలో వర్ణ వ్యవస్థ రూపొందుతూ వచ్చింది. ఆ క్రమమంతా చరిత్ర అధ్యయనం ద్వారా తెలుసుకోవచ్చు. స్థానికులైన తెగలు, జాతులు, బౌద్ధులు చాతుర్వర్ణంగా శూద్రులుగా, అతిశూద్రులుగా త్రైవర్ణీకులు భావించడం జరిగింది. ప్రజలు మాత్రం తమకు తాము అలా భావించుకోలేదు అని గమనించడం అవసరం.

చరిత్ర పరిణామంలో కమ్యూన్, సోషలిస్టు భావాలు:

గణ తెగల, జనపదాలు, రాజ్య కాంక్షతో, రాజ్యంలో కలపబడ్డాయి. రాజ్య సరిహద్దులు విస్తరించాయి. రాజ్యం, సామ్రాజ్యం వ్యవస్థలు ఏర్పడుతూ వచ్చాయి. బుద్ధుడు గణ తెగల, జనపదాల రాజన్య నాయకుల కాలంలో జన్మించాడు. బుద్ధుడి కాలం నాటికి 16 మహాజనపదాలు ఉండేవి. నిజామాబాద్, బోధన్, అస్సక రెండు మహా జనపదాలు కూడా బౌద్ధ సాహిత్యంలో రికార్డు చేయబడ్డాయి. జనపదాలు, మహా జనపదాలు ఫెడరలిజంలో భాగంగా రాజ్యంలో కలిపివేయబడుతూ, చేర్చుకోబడుతూ వస్తున్న కాలం. నందరాజుల కాలం. ఆ క్రమమే నంద వంశ, మౌర్య వంశ సామ్రాజ్యాల కాలంగా విస్తరిల్లింది. అలా చరిత్ర పరిణామంలో కొనసాగుతూ వచ్చిన సోషలిస్టు కమ్యూన్ భావాలు బౌద్ధ జైన బోధనల్లో విస్తారంగా లభిస్తాయి.

బుద్ధుని బోధనల ద్వారా ప్రపంచం ఎంతో ప్రభావితమైంది. బౌద్ధం తర్వాత ఎన్నో శతాబ్దాలకు క్రైస్తవం, ఇస్లాంలు పుట్టాయి. ఈ రెండు బౌద్ధం నుంచి ఎంతో స్వీకరించాయి. సరిగ్గా చెప్పాలంటే క్రైస్తవం, ఇస్లాంలకు బౌద్ధం తల్లివంటిది. వైదికం కూడా బౌద్ధం నుంచి ఎంతో స్వీకరించింది. అనుస రించింది. 'ఓం సహనా భవతు / సహనౌ భునతు / సహవీర్యం కరవావహై / తేజస్వి నావధీతమస్తు / మవిద్విషావహై ఓం శాంతి, శాంతిహి' అని వైదికంలో అందరం కలిసి భుజిస్తాం. కలిసి ఉంటాం అని అన్నారు.

సామ్యవాదం, సామాజిక న్యాయమే సోషలిజం:

ఇలా చరిత్ర పరిణామం గమనిస్తే... సోషలిజం, సామ్యవాదం సమానత్వం, సామాజిక న్యాయమే సోషలిజం. సోషలిజం అన్నది పారిశ్రామిక విప్లవం నుండి పుట్టిన సిద్ధాంతం అని చాలా మంది భావిస్తుంటారు. వారంతా ప్రపంచ చరిత్రను యూరపు కేంద్రంచేసి ఆలోచించేవారో, దాని ప్రభావం నుండి బయటపడని వారో అయి ఉంటారు.

బుద్ధుడు, మార్క్స్, ఎంగెల్స్‌లు:

బుద్ధుడు జీవితమంతా యాభై యేళ్ళపాటు చేసిన ప్రయాణాలు ప్రవచనాలు ఊరికే పోలేదు. తత్వశాస్త్రం, తర్కశాస్త్రం, సాహిత్యం, కళలు, అలంకార శాస్త్రాలు, జీవన విధానం, సంస్కృతి, వ్యక్తిత్వ వికాసం తదితర అనేక రంగాల్లోకి విస్తరించింది. బుద్ధుడి అనాత్మవాదం ప్రతీది మారుతుంది, పరస్పర సంబంధంలో పరిణామం జరుగుతుంది. ప్రతీత్య సముత్పాద అని తాత్విక భావనలు స్పష్టంగా రూపుదిద్దుకున్నాయి.

బౌద్ధ అలంకార శాస్త్రాలు, భారతీయ సాహిత్యం, సంస్కృతి కళల్లో నిర్వహించిన పాత్ర మహోన్నతమైనది. ప్రాచ్య దేశాల తర్క శాస్త్రంలో బౌద్ధం ప్రపంచంలోనే అత్యున్నత శిఖరాలకు చేరుకుంది. నలంద, తక్షశిల, శ్రీపర్వత నాగార్జున, విక్రమశిల విశ్వవిద్యాలయాలు ప్రపంచానికి అందించిన శాస్త్రాలు ఎన్నో! విశ్వవిద్యాలయాల్లో నేర్చుకున్న విద్యార్థులు విత్తనాలు చల్లినట్లుగా ప్రపంచమంతటా విస్తరించారు. ప్రపంచాన్ని అర్థం చేసుకోవడంలో తత్వశాస్త్రం, తర్కశాస్త్రం, విజ్ఞాన శాస్త్రాలు నిర్వహించిన పాత్ర మహోన్నతమైనది.

ప్రతి 500 సంవత్సరాలకు బౌద్ధంలో మలుపులు తిరిగిన తత్వశాస్త్రాలు, తర్క శాస్త్రాలు నిరంతరం సమకాలీనమవుతూ తమ ఆధికృతను నిలబెట్టు కున్నాయి. అనాత్మవాదం ప్రతిదీ మారుతుంది, ప్రతీత్య సముత్పాద అనే సూత్రీకరణ తర్కశాస్త్రంలోని, తత్వశాస్త్రంలోని అత్యున్నతమైన సూత్రీకరణలు. అనేక సామాజిక, ప్రాకృతిక చలన క్రమాలు సంశ్లేషణలో ఒక పరిణామం సిద్ధిస్తుంది అని ప్రతీత్య సముత్పాద స్పష్టం చేసింది. శతాబ్దాలుగా నేటికీ ఈ సూత్రమే లోకాన్ని వీక్షించడంలో ప్రధానపాత్ర వహిస్తుంది. **(తరువాయి భాగం వచ్చే సంచికలో)**

## మానవత్వం చాటుకున్న ఎస్ఐ సతీష్ కుమార్



మధిర, జులై 07, ప్రజాపాలన ప్రతినిధి:మధిర టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్ తన మానవత్వాన్ని చాటుకున్నారు. బుధవారం రైల్వే స్టేషన్ కి వెళ్ళే దారిలో అండర్ బ్రిడ్జి కింద వృద్ధురాలు పిడీచల్ వచ్చి పడిపోవడంతో అటుగా వెళుతున్న ఎస్ఐ ఆ సంఘటనను చూసి వెంటనే ఓ ఆటోను ఆపి ఆ వృద్ధురాలను మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వారి మానవత్వాన్ని చాటుకున్నారు. అక్కడే ఉన్న వారు ఎస్ఐ సతీష్ కుమార్ మానవత్వాన్ని చూసి ప్రజలుఅభినందించారు.

## ఇంటింటికీ మొక్కలు పంపిణీ



మధిర జులై 07, ప్రజాపాలన ప్రతినిధి: మున్సిపాలిటీ పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు 18 వ వార్డు కౌన్సిలర్ అరిగే రజిని కుమారి పేర్కొన్నారు. పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఈరోజు వార్డు లోని ప్రజలకు ఇంటింటికి ఆరు మొక్కలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి అరిగే కార్యదర్శి శ్రీనివాసరావు వినాయకుడి గుడి చైర్మన్ మిర్యాల సీతారామయ్య వార్డు ఇంచార్జ్ ఆర్పి లు ఆశా వర్కర్లు వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కొంచెం కృష్ణ రావు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం





మధిర జులై 07, ప్రజాపాలన ప్రతినిధి:మున్సిపాలిటీజిల్లా బిజెపి పార్టీ కార్యవర్గ సభ్యులు కొంచెం కృష్ణ రావు ఆధ్వర్యంలో మొక్కలు నాటడం సేవా వీక్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా రాష్ట్ర పార్టీ మరియు జిల్లా పార్టీ ఆదేశాల మేరకు మధిర 16 వార్డు నందు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు కుంచం కృష్ణారావు బిజెపి జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు కుంచం మల్లేశ్వరి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రి నందు కోవిడ్ పేషెంట్లకు బ్రెడ్ ప్యాకెట్లు, అరటిపళ్ళు అందజేసి వేడుకలను నిర్వహించి ఆ మహానుభావుడికి ఘనంగా నివా ళు లర్పించారు.

## ప్రభుత్వ పాలసీ కి వ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

### నేరాల నిర్మూలన కోసమే కార్డెన్ అండ్ సెర్చ్ మంచిర్యాల ఎసిపి అఖిల్ మహాజన్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూలై07, ప్రజాపాలన :ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా నిషేధిత గుట్కాల , గుడుంబా తయారీ, బెల్టు షాపుల నిర్వహణ, ఇసుక అక్రమ రవాణా, కలప అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలు బాధపడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల ఎసిపి అఖిల్ మహాజన్ హెచ్చరించారు. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం లోని తానిమడుగు గ్రామంలో రామగుండం పోలీస్ కమిషనర్ వి.సత్యనారాయణ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఏసీపీ అఖిల్ మహాజన్, లక్షెటిపేట సిఐ నారాయణ నారక్ నేతృత్వంలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇళ్లను సోదాలు చేశారు ఎలాంటి అనుమతులు లేకుండా బెల్టుషాపు నడుపుతున్న, అక్రమంగా టేకు కలప నిల్వచేసిన, గుడుంబా తయారు చేస్తున్న ముగ్గురు వ్యక్తుల పట్టుకొని వారి పై కేసు నమోదు చేయడం చేశారు. వాహన పత్రాలు సరిగా లేని 30 మోటార్ సైకిల్లను , 2 ఆటోలను, ఒక కలప కోసే మిషిన్ ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. వాహనాల సంబందించిన అని ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ కలిగి ఉండాలి అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఉండి ఏదైనా ప్రమాదం జరిగిన సమయం లో ఇన్సూరెన్స్ వర్తించదని పేర్కొన్న ఆయన ఇన్సూరెన్స్ గడువు ముగియాక ముందే దానిని రినివల్ చేపించుకోవాలని సూచించారు. మహిళల భద్రతే పోలీస్ లక్ష్యం అన్నారు. మహిళల, యువతులు, చిన్నపిల్లల తో మర్యాదగా ప్రవర్తించాలి. వారిని గౌరవించాలి. మన కుటుంబ సభ్యులతో ఎంత మర్యాదగా ఉంటామో బయట వారితో కూడా అలాగే మెదలాలి అని సూచించారు. మహిళ పట్ల, చిన్న పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వారిని మానసిక, శారీరకంగా హింసించిన వారిపట్ల చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు. గ్రామంలో ఎవరైనా కొత్తవారు అనుమానా స్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే పోలీస్ లకు , డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ,వెంటనే చర్యలు చేపడతామన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డిసిపి సంజీవ్, మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, లక్షెట్టిపేట ఎస్ఐ చంద్రశేఖర్, %ూా×% లు, సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లె ప్రగతిలో బాగంగా పలు గ్రామాలలో పర్యటించిన

## జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



బోనకల్లు ప్రజా పాలన ప్రతినిధి ఏడో తేదీమొదటిగా జానకీపురం లో సర్పంచ్ చిలక వేంకటేశ్వర్లు గారి ఆద్వర్యంలో పల్లెప్రగతిలో బాగంగా మొక్కలు నాటారుఆనంతరం గ్రామప్రజలకు మొక్కలు పంపిణి చేసారుఆనంతరం రాపల్లి గ్రామంలో నరేష్ గారి తాత గారు మరణించడంతో వారి భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అనంతరం చిన్న బీరవల్లి గ్రామం సర్పంచ్ శాంతయ్య గారి తండ్రిగారు తల్లిగారు ఇటీవల మరణించటంతో వారిచిత్రపటానికినివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారుఅనంతరం గ్రామంలో ఇటీవల మరణించిన ముళ్లపాటి చిట్టిబాబు గారు, చల్లా కృష్ణ మూర్తి గారి భార్య గారు రాణి గారు, తెలకపల్లి బ్రహ్మంగారు ఇటీవల మరణించడంతో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి కొండ, రైతు బంధు సమితి మండల కన్వీనర్ వేమూరి ప్రసాద్, జానకిపురం సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు, కొమ్మినేని ఉపేంద్ర, వెనిగండ్ల మురళి,ఇటుకల శ్రీనివాసరావు, చంద్ర వెంకట్ రావు, కిరణ్,ఏనామద్ది శ్రీను, సూర్యదేవర సుధాకర్, రామకృష్ణ, కాకాని శ్రీను,గుమ్మా నాగేశ్వరావు, సునీల్,ఉద్దండు తదితర బోనకల్ మండల టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అధికారులు హాజరైనారు.



## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం


మధిర మధిర ప్రజా పాలన ప్రతినిధి : మున్సిపాలిటీ మధిరమ్మార్పీఎస్ కార్యాలయం లో జెండా ఆవిష్కరణ మరియు సామాజిక హర్యానా వర్తకులు బహుజన వర్గాల గొంతుక అలుపు ఎరుగని ఉద్యమ వీరుడు అనగారిన వర్గాల ఆత్మీయ బంధువు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారికి 57వ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు ఈ కార్యక్రమం మధిర %వీ=ూా% కార్యాలయంలో కేక్ కట్ చేసి మండల గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ లో జరిగినవి ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కనక పూడి శ్రీను మాదిగ రాయబారపు దేవదాస్ మాదిగ %ఎంజూ% నాయకులు %ంఎ% రంజాన్ గుమ్మడి రామారావు %వీజుఖీ% నాయకులు పార్శపు ఏనూక మాదిగ %మీఖీ% మండల నాయకులు వేల్పులపవన్ కళ్యాణ్ మండల నాయకులు పల్లె పోగు స్వామి మాదిగ కనక పూడి వెంకన్న మాదిగ తడకమళ్ళ పుల్లయ్య మాదిగ కనక పూడి భాస్కర్ మాదిగ సంగేపు నాగేశ్వరరావు వేల్పుల మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు కోట వెంకటేశ్వరరావు మాదిగ మధిర మండలంలోని జెండా ఆవిష్కరణ జరిగినవి తదితరులు పాల్గొన్నారు



## టార్గెట్ ఫిక్స్ చేసుకుని

# దూసుకు పోతున్న ఆదిపురుష్


ప్రభాస్ మొదటి బాలీవుడ్ చిత్రం ఆదిపురుష్ కోసం దేశ వ్యాప్తంగా సినీ అభిమానులు ఎదురు చూస్తున్నారు. బాలీవుడ్ దిగ్గజ దర్శకుడు రూ.500 కోట్లకు మించిన బడ్జెట్ తో ఈ సినిమాను భారీ మోషన్ క్యాప్చర్ మూవీగా రూపొందిస్తున్నాడు. మెజార్టీ పార్ట్ గ్రాఫిక్స్ వర్క్ ఉండే ఈ సినిమా రామాయణ ఇతివృత్తం తో రూపొందబోతున్నట్లుగా ఇప్పటికే దాదాపుగా క్లారిటీ వచ్చింది. రాముడిగా ప్రభాస్ ను చూడబోతున్న నేపథ్యంలో అభిమానుల అంచనాలకు హద్దు లేకుండా పోయింది. ప్రభాస్ చేస్తున్న మొదటి మైథలాజికల్ ఫిల్మ్ అవ్వడం వల్ల ఇండస్ట్రీ వర్గాలు కూడా దృష్టి పెట్టి ఎదురు చూస్తున్నాయి. గత ఏడాది ప్రారంభం అయిన ఈ సినిమా కరోనా కారణంగా షూటింగ్ కాస్త ఆలస్యం అవుతోంది. షూటింగ్ విషయంలో బ్రేక్ వచ్చినా కూడా వచ్చే ఏడాది ఆగస్టులో విడుదల చేయాలనే నిర్ణయానికి కట్టుబడి ఉండాలనే ఉద్దేశ్యంతో దర్శకుడు ఓమ్ రౌత్ తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నాడు. సెకండ్ వేవ్ నుండి మెల్ల మెల్లగా బయట పడుతున్న నేపథ్యంలో వెంటనే ఆదిపురుష్ షూటింగ్ ను ఓమ్ రౌత్ పునః ప్రారంభించాడు. సుదీర్ఘ కాలంగా వాయిదా పడుతూ ఆలస్యం అవుతూ వస్తోన్న రాధే శ్యామ్ షూటింగ్ వల్ల ప్రభాస్ కాస్త సమయం అడగడంతో ఆయన లేని సన్నివేశాలను కీలక నటీనటులతో ఓమ్ రౌత్ తెరకెక్కిస్తున్నాడట. రాధే శ్యామ్ షూటింగ్ ను ముగించుకున్న వెంటనే ఏమాత్రం గ్యాప్ తీసుకోకుండా ఆదిపురుష్ టీమ్ తో జాయిన్ అవ్వాలని ప్రభాస్ ఎదురు చూస్తున్నాడు. ప్రస్తుతం ముంబయిలోని ఒక స్టూడియోలో వేసిన ప్రత్యేక సెట్ లో ఈ సినిమా చిత్రీకరణ జరుపుతున్నారు. మరో వైపు గ్రాఫిక్స్ వర్క్ కూడా జరుగుతున్నట్లుగా సమాచారం అందుతోంది. బాలీవుడ్ మీడియా సర్కిల్స్ ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం సినిమాను అక్టోబర్ వరకు పూర్తి చేసి ఆ తర్వాత పూర్తిగా గ్రాఫిక్స్ వర్క్ పై దృష్టి పెట్టాలని దర్శకుడు ఓమ్ రౌత్ భావిస్తున్నాడట. టార్గెట్ ను ఖరారు చేసుకుని ఆ సమయంకు ఖచ్చితంగా పూర్తి చేయాలనుకునే ఓమ్ రౌత్ ఆదిపురుష్ విషయంలో కూడా పక్కా ప్లానింగ్ తో సిద్దంగా ఉన్నట్లుగా తెలుస్తోంది. టార్గెట్ ఫిక్స్ చేసుకున్న ఓమ్ రౌత్ వచ్చే ఏడాది ఆగస్టు కు ఖచ్చితంగా సినిమా విడుదల చేయడం ఖాయంగా ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. గత ఏడాదిలోనే 2022 ఆగస్టులో ఆదిపురుష్ విడుదల తేదీ అంటూ ప్రకటించి అందుకు తగ్గట్లుగా వర్క్ చేసుకుంటూ ముందుకు సాగుతున్న దర్శకుడు ఓమ్ రౌత్ ముందు ముందు కూడా తప్పకుండా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటే అనుకున్న తేదీకి విడుదల చేయడం ఖాయం అంటున్నారు. పస్తుతం ప్రతి రోజు ఉదయం నుండి రాత్రి పొద్దు




పోయే వరకు ఆదిపురుష్ షూటింగ్ సాగుతున్నట్లుగా చెబుతున్నారు. హీరోయిన్ కృతి సనన్ తో పాటు కీలక నటీ నటులు కూడా ఈ షెడ్యూల్ లో పాల్గొంటున్నారు. అతి త్వరలో ప్రభాస్ జాయిన్ అవ్వబోతున్న నేపథ్యంలో మరింత మంది నటీ నటులు షెడ్యూల్ కు హాజరు అయ్యే అవకాశాలు ఉన్నాయి. సైఫ్ అలీ ఖాన్ ఈ సినిమాలో రావణుడి పాత్రలో కనిపించబోతున్నాడు. ఆయన పై కీలక సన్నివేశాల చిత్రీకరణ ఇప్పటికే పూర్తి అయినట్లుగా సమాచారం అందుతోంది. ఆయన మరో షెడ్యూల్ లో పాల్గొనాల్సి ఉంటుంది. రామాయణంను కొత్తగా చూపించబోతున్నట్లుగా చెబుతున్న ఓమ్ రౌత్ సినిమాలో ప్రభాస్ ను ఎలా చూపిస్తాడో అనేది చర్చనీయాంశంగా మారింది.

# ఉపాసన 'మిస్టర్ సి' ముచ్చట్లు

మెగా వారి కోడలు ఉపాసన ఎన్ని రంగాల్లో తన ముద్రను వేస్తుందో చూస్తూనే ఉన్నాం. వైద్య రంగం నుండి మొదలుకుని సేవా రంగం వరకు ఆమె అన్నింట కనిపిస్తూ ఉన్నారు. ఒక హెల్త్ మ్యాగజైన్ కు ఎడిటర్ గా కూడా ఆమె వ్యవహరిస్తూ బిజీగా ఉంటున్నారు. అంత బిజీలోనే ఆమె తన భర్త మరియు కుటుంబంకు సమయం కేటాయిస్తూనే ఉంటారు. రామ్ చరణ్ ప్రతి ప్రత్యేక సందర్బంలో కూడా ఆమె పక్కన ఉంటారు. ఇక రామ్ చరణ్ కు ముద్దుగా మిస్టర్ సి అంటూ పేరు పెట్టుకున్న ఉపాసన తాజాగా ఒక మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలను వెల్లడించింది.రామ్ చరణ్ తో సమయం కేటాయించడం విషయమై ఆమె స్పందిస్తూ రెగ్యులర్ గా హాలీడేస్ కు వెళ్తూ ఉంటాం అంది. ఇక రామ్ చరణ్ ను మిస్టర్ సి అని ఎందుకు పిలుస్తారు.. ఆ పేరు ఎలా పెట్టారంటూ ప్రశ్నించగా ప్రత్యేకంగా కారణం అంటూ ఏమీ లేదన్నా ఆమె నాకు అత్యంత సన్నిహితంగా ఉండే వారికి నాకు నచ్చినట్లుగా బిరుదులు ఇచ్చుకుంటూ నిక్ నేమ్స్ పెట్టుకుంటూ పిలుచుకుంటూ ఉంటాను. అలా చరణ్ కు మిస్టర్ సి అని పిలుచుకుంటాను అంటూ ఆమె చెప్పుకొచ్చింది. సోషల్ మీడియాలో చరణ్ గురించి ఏ విషయం చెప్పాలన్నా కూడా ఆమె మిస్టర్ సి అంటూ పోస్ట్ చేస్తూ ఉంటుంది.ఇక వీళ్ల పెళ్లి అయ్యి దాదాపుగా పదేళ్లు కావస్తుంది. కాని ఇప్పటి వరకు పిల్లలు లేరు. వీళ్లతో పాటు పెళ్లి అయిన అల్లు అర్జున్ స్నేహా రెడ్డిలు ఇద్దరు పిల్లలతో ఎంజాయ్ చేస్తున్నారు. మెగా అభిమానుల్లో ఎప్పుడెప్పుడు చిరంజీవికి మనవడు వస్తాడా అనే ఆసక్తి ఉంది. ఆ విషయమై కూడా ఉపాసన స్పందించింది. తప్పకుండా సమయం వచ్చినప్పుడు అన్ని జరుగుతాయి. దేనికైనా ఒక సమయం రావాలి. ఆ సమయం కోసం వెయిట్ చేయాలన్నట్లుగా చెప్పుకొచ్చారు. కొందరు ఉపాసనకు పిల్లలు కనే ఉద్దేశ్యం లేదా అంటూ ప్రశ్నిస్తుండగా ఆమె మాత్రం ఖచ్చితంగా పిల్లలు




కావాలి అన్నట్లుగా ఉపాసన వ్యాఖ్యలు చేశారు. చరణ్ ను తండ్రిగా చూడాలంటే అభిమానులు మరి కొన్నాళ్లు వెయిట్ చేయాల్సి రావచ్చు.ఇక రామ్ చరణ్ సినిమాల సంగతికి వస్తే రాజమౌళి దర్శకత్వంలో భారీ బడ్జెట్ తో రూపొందుతున్న ఆర్ ఆర్ ఆర్ సినిమా చిత్రీకరణ ముగింపు దశకు చేరుకుంది. దాంతో పాటు చిరంజీవి ఆచార్య సినిమా లో కీలక పాత్రలో ఈయన కనిపించబోతున్నాడు. అంతే కాకుండా ఆచార్య సినిమా నిర్మాణంలో కూడా చరణ్ భాగస్వామి అనే విషయం తెల్సిందే. పెద్ద ఎత్తున అంచనాలున్న ఆచార్య సినిమా మరియు ఆర్ ఆర్ ఆర్ లు అతి త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఈ రెండు సినిమా ల తర్వాత శంకర్ దర్శకత్వంలో దిల్ రాజు నిర్మించబోతున్న సినిమాలో చరణ్ నటించబోతున్నాడు.

# ఆ ఛాన్స్ వదులుకున్నందుకు ఇప్పటికీ బాధే



బాలీవుడ్ లో సంచలనాల రాంగోపాల్ వర్మ తెరకెక్కించిన సర్కార్ అప్పట్లో ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. బిగ్ బి అమితాబ్ బచ్చన్- అభిషేక్ బచ్చన్- కృష్ణకుమార్ మీనన్ ప్రధాన పాత్రలో నటించారు. బాక్సాఫీస్ వద్ద కోట్లు వసూలు చేసింది. పొలిటికల్ క్రైమ్ థ్రిల్లర్ కాన్సెప్ట్ తో సినిమా ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతుంది. వర్మ తనదైన శైలి మేకింగ్ తో యాక్షన్ సన్నివేశాలతో రక్తి కట్టించారు.ఆర్జీవీ సృష్టించిన ప్రతి పాత్రా హైలైట్. ముఖ్యంగా ఇందులో వీరేంద్ర స్వామి అనే పాత్రను తెలుగు నటుడు జీవా పోషించారు. ఆ పాత్రలో జీవ నిజంగా జీవం పోసారనే చెప్పాలి. స్వామి పాత్రలో ఆహార్యం నటన అన్నీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.గుబురు గెబ్బం... మీసాలతో కనిపించే ఆ పాత్ర ఆద్యంతం ఆకట్టుకుంటుంది. అయితే ఈ పాత్రలో తొలుత టాలీవుడ్ వెటరన్ నటుడు తనికెళ్ల భరణికి అవకాశం దక్కిందన్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఓ ఇంటర్వ్యూలో తనికెళ్ల భరణి స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. అయితే ఆ ఛాన్స్ వదులుకున్నందుకు తర్వాత చాలా బాధ పడ్డానని...ఇప్పటికీ బాధపడుతున్నానని తెలిపారు. జీవా నటించిన పాత్రలో నటించమని ముందుగా రామ్ గోపాల్ వర్మ కోరారుట. అందుకుగాను బాగా గెడ్డం.. మీసాలు పెంచాలని కోరారుట. కానీ అందుకు తనికెళ్ల భరణి ఇంట్రెస్ట్ చూపించక సున్నితంగా అవకాశం తిరస్కరించానని తెలిపారు.ఆ తర్వాత వర్మ అసిస్టెంట్ మరొకరు భరణి ఒప్పించే ప్రయత్నం చేసారుట. అప్పుడు తనకు ఫుల్ గా సినిమాలు ఉన్నాయని...డేట్లు సర్దుబాటు చేయడం కష్టం అవుతుందని అతన్ని ఒప్పించి పంపించేసినట్లు తెలిపారు. అయితే సినిమా రిలీజ్ అయిన తరవాత ఆ పాత్ర తానెందుకు చేయలేదని చాలా బాధపడినట్లు భరణి రియలైజ్ అయ్యారు. ఇలాంటి పాత్రలు అరుదుగా పుడతాయని వర్మ లాంటి వారే అలాంటి పాత్రల్ని సృష్టించగలరని కొనియాడారు. మొత్తానికి వర్మ మరోసారి మరో దిగ్గజ నటుడితో శభాష్ అనిపించుకున్నారు. ఆర్జీవీ మొదటి సినిమా శివకు తనికెళ్ల భరణి సంభాషణలు అందించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఈ జోడీ చాలా సినిమాలకు కలిసి పని చేశారు. భరణి తన సినిమాల్లో రచయితగా నటుడిగానూ సత్తా చాటారు.



# అందాల రాక్షసి గట్టి బ్రాండే పట్టింది



ఈమద్య కాలంలో స్టార్స్ కు రెండు చేతుల సంపాదన. ఎంత క్రేజ్ ఉంటే అంత సంపాదన అన్నట్లుగా పరిస్థితి ఉంది. చిన్న చిన్న కంపెనీల నుండి అంతర్జాతీయ స్థాయి కంపెనీల వరకు ఆయ కంపెనీల రేంజ్ ను బట్టి స్టార్స్ ను ఎంపిక చేసుకుని తమ ఉత్పత్తులను ప్రమోట్ చేస్తున్నారు. కొందరు హీరోయిన్స్ సినిమాల్లో పెద్దగా కనిపించకున్నా కూడా ఈ ప్రమోషనల్ హోర్డింగ్స్ మరియు కమర్షియల్ యాడ్స్ లో కనిపిస్తున్నారు. ఫేమ్ ఉన్నా లేకున్నా ఏదో ఒక కమర్షియల్ లో కనిపించే అవకాశాలు వస్తున్నాయి. అందాల రాక్షసి లావణ్య త్రిపాఠి కెరీర్ లో నిలకడగా సాఫీగా ముందుకు సాగుతుంది.పెద్ద ఎత్తున సక్సెస్ లు అందుకోలేక పోయినా కూడా మొదటి సినిమా ఇప్పటి వరకు కెరీర్ ను నెట్టుకుంటూ అయితే రావడంలో సక్సెస్ అయ్యింది. ఈ అమ్మడు తెలుగుతో పాటు సౌత్ లోని ఇతర భాషల్లో కూడా మంచి గుర్తింపును అయితే దక్కించుకుంది. అందుకే ఈమెకు ఒక మంచి కమర్షియల్ యాడ్ లో నటించే అవకాశం వచ్చింది. గతంలో సూపర్ స్టార్ మహేష్ బాబు.. కన్నడ స్టార్ పునీత్ లతో పాటు ఇంకా పలువురు బ్రాండ్ అంబాసిడర్స్ గా వ్యవహరించిన గోల్డ్ విన్నర్ కు ఇప్పుడు ఈమె రంగంలోకి దిగబోతుంది. గోల్డ్ విన్నర్ ఆయిల్ కంపెనీ వారు లావణ్య త్రిపాఠితో ఏడాదికి గాను ఒప్పందం చేసుకున్నారట.ఇటీవలే చెన్నైలో సదరు బ్రాండ్ కు కమర్షియల్ యాడ్ ను కూడా ప్రముఖ యాడ్ డైరెక్టర్ చిత్రీకరించాడట. అతి త్వరలోనే ఆ కమర్షియల్ యాడ్ బుల్లి తెరపై సందడి చేయబోతుంది. తెలుగు మరియు తమిళంతో పాటు ఇతర భాషల్లో కూడా లావణ్య నటించిన యాడ్ ప్రసారం కాబోతుంది. సినిమాల పరంగా కాస్త నిరుత్సాహం ఉన్నా కూడా ఎప్పటికప్పుడు ఆమెకు వస్తున్న ఆఫర్ల విషయంలో మాత్రం చాలా సంతృప్తిగానే ఆమె ఉన్నట్లుగా తెలుస్తోంది. ఈ ఏడాది రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చి కమర్షియల్ సక్సెస్ లు దక్కించుకోకున్నా కూడా తన అందంకు మరియు నటకు పాజిటివ్ రెస్పాన్స్ ను దక్కించుకోవడంలో సఫలం అయ్యింది.ముందు ముందు అయినా ఈ అమ్మడు కమర్షియల్ సక్సెస్ లను దక్కించుకుంటుందేమో చూడాలి. అందాల రాక్షసి తర్వాత చిన్న బ్రేక్ తీసుకున్న ఈమె ఆ తర్వాత వరుసగా సినిమాలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉంది. పెద్ద హీరోల సరసన ఒక్క ఛాన్స్ కోసం వెయిట్ చేస్తున్న ఈ అమ్మడికి ఆ ఛాన్స్ వస్తుందా అనేది చూడాలి. ప్రస్తుతం ఈమె ఒకటి రెండు సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. అతి త్వరలోనే అవి పట్టాలెక్కే అవకాశం ఉంది.సినిమాలు మాత్రమే కాకుండా ఈమెకు వెబ్ సిరీస్ ల నుండి కూడా ఆఫర్లు వస్తున్నాయి. క్యూట్ గా ఒక పద్దతైన అమ్మాయిగా కనిపించే లావణ్య త్రిపాఠి అందాల ఆరబోత విషయంలో ఎప్పుడు కూడా వెనక్కు తగ్గదు. ఆమె సోషల్ మీడియాలో రెగ్యులర్ గా అందాల విందు చేస్తూనే ఉంటుంది.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989